రంగారెడ్డి

సాయి సూర్య
తెలుగు దిన పత్రిక
www.saisuryaa.com
T/TG/2024/1225/9690/1229
పేజీలు : 08 వెల : 04/-
ప్రచురణ : హైదరాబాద్ సంపుటి : 01, సంచిక : 47, ఎడిటర్ : పోలగోని రాజేష్, మంగళవారం 08-4-2025

యువత ఉసురు తీస్తున్న బెట్టింగ్ 5లో

గ్రీన్ హౌస్ దిశగా 'సాగు'దాం! 5లో



## బాలికపై 22 మంది గ్యాంగ్ రేప్

### - వారం రోజుల పాటు దారుణం

**న్యూఢిల్లీ:** ఉత్తర్‌ప్రదేశ్‌లోని వారణాసిలో 22 మంది నిందితులు ఓ 19 ఏళ్ల యువతిని కిడ్నాప్ చేసి సామూహిక అత్యాచారం చేశారు. వారిలో ఆరుగురిని అరెస్టు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. నిందితులు వారం రోజులపాటు ఆ యువతిపై అతాచారం చేసినట్లు సమాచారం. పరారీలో ఉన్న మిగతా నిందితులను పట్టుకోడానికి పోలీసులు గాలిస్తున్నారు. ఉత్తర వారణాసిలోని లాల్‌పుర్‌కు చెందిన ఆ టీనేజర్ యువతి తన ఫ్రెండ్‌ను చూసేందుకు మార్చి 29న ఇంటి నుంచి బయల్దేరింది. ఇదివరలో ఆమె ఒంటరిగానే సురక్షితంగా వెళ్లివచ్చేది. కానీ ఆ రోజున మాత్రం ఆమె ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. ఏప్రిల్ 4న వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు.అదే రోజున కిడ్నాపర్లు ఆమెకు మత్తుమందు ఇచ్చి పండేపూర్ కూడలిలో వదిలిపెట్టారు. ఆమె సమీపంలోనే ఉన్న ఫ్రెండ్ ఇంటికి ఎలాగోలా చేరుకుంది. తర్వాత వారు ఆమెను ఇంటికి చేర్చారు. తనపై జరిగిన దారుణాన్ని ఆ యువతి తండ్రికి తెలుపగా కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కిడ్నాపర్లు ఆమెను అనేక చోట్లకు తీసుకెళ్లి లైంగికంగా దాడికి పాల్పడ్డారని ఆ యువతి తెలిపినట్లు తెలుస్తోంది. ఆమెపై హుక్కా బార్‌లో, హొటల్‌లో, లాడ్జ్‌లో , గెస్ట్‌హౌస్‌లో ఇలా పలు ప్రాంతాల్లో 22 మంది బలాత్కరించారని ఆమె ఫిర్యాదులో పేర్కొంది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదుచేసుకుని అదే రోజు

మిగతా 2లో

# దేశ వ్యాప్త కులగణన అత్యవసరం

- బడుగులకు కోటా పెరగాల్సిందే
- బీహార్ వైఫల్యం నుంచి గుణపాఠాలు
- కార్పొరేట్ల కేంద్రీకృత పాలనతో అన్యాయం
- పాట్నా సదస్సులో కాంగ్రెస్ నేత రాహుల్

**పాట్నా :** అణగారిన వర్గాల సాధికారత, అభ్యున్నతే తమ పార్టీ ముందున్న తక్షణ కర్తవ్యం అని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తెలిపారు. సోమవారం బీహార్ రాజధాని పాట్నాలో జరిగిన ఓ సదస్సులో ఆయన ప్రసంగించారు. బీహార్‌లో తప్పిదాలతో తమ పార్టీ చాలా వరకూ గుణపాఠాలు నేర్చుకుందన్నారు. సామాజిక , వర్గ ఆర్థిక విషయాల పరంగా బీహార్‌కు ప్రత్యేకత ఉంది. అణగారిన వర్గాలకు అక్కడ సర్వతోముఖాభివృద్ధి ద్వారా న్యాయం చేయడంలో విఫలం అయ్యామని , లోపం ఎక్కడ జరిగిందనేది బేరీజు వేసుకుంటామని లోక్‌సభలో విపక్ష నేత అయిన రాహుల్ తెలిపారు. అసెంబ్లీ ఎన్నికలకు నెలల ముందు ఇక్కడి పరిస్థితి నేపథ్యంలో రాహుల్ స్పందించారు. బీహార్‌లో ఆర్జేడీ, వామపక్షాల కూటమిగా కాంగ్రెస్ ఈ ఎన్నికలలో బలీయ అధికార పక్షం ఎన్‌డిఎతో తలపడనుంది.



సంవిధాన్ సురక్షా సమ్మేళన్ పేరిట రాజ్యాంగ పరిరక్షణ ఇతివృత్తంతో ఇక్కడ సదస్సు జరిగింది. దేశంలో ప్రధాని మోడీ నాయకత్వపు కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ల పాలనకు శ్రీకారం చుట్టిందని రాహుల్ విమర్శించారు. మొత్తం జనాభాలో కేవలం అయిదు శాతం ప్రాతినిధ్యం వహించే పట్టుమని 10 నుంచి 15 మంది మొత్తం కార్పొరేట్ వ్యవస్థను శాసిస్తున్నారని రాహుల్ స్పందించారు. బీహార్‌లో తాము సరైన విధంగా వ్యవహరించలేదని అంగీకరించే వ్యక్తులలో తాను మొదటివాడిని అని , ఇక్కడ తమ వ్యవహార శైలి ఉండాల్సిన రీతిలో లేదన్నారు. అయితే పొరపాట్లను చక్కదిద్దుకుని ముందుకు వెళ్లాల్సి ఉంటుందన్నారు. తమ పార్టీ, మిత్రపక్షాలతో కలిసి ఇక్కడి ఎస్‌సిలు, ఎస్‌టిలు , ఒబిసిల, పూర్తిగా వెనుకబడ్డ వర్గాల , మైనార్టీల మేలుకు పాటుపడాల్సి ఉంటుందన్నారు.

చాలా కాలం వరకూ బీహార్‌లో ప్రాబల్యం చాటుకున్న కాంగ్రెస్ 1990 నాటి మండల్ ఉద్యమంతో పూర్తిగా వెనుకబడింది. ఇతర పార్టీలతో పొత్తులతోనే ఎన్నికలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పునరుజ్జీవనానికి ఇటీవలి కాలంలో తాము చర్యలు చేపట్టామని వివరించారు. అయితే ఇవి గణనీయం అయినవి కాకపోవచ్చు, కానీ కీలకమైనవే. జిల్లా స్థాయి కాంగ్రెస్

మిగతా 2లో

## దిల్‌సుఖ్‌నగర్ బాంబు పేలుళ్ల కేసులో నేడు తీర్పు

### - 2013నాటి కేసులో దోషులను తేల్చనున్న హైకోర్టు



**హైదరాబాద్ :** దిల్‌సుఖ్‌నగర్ బాంబు పేలుళ్ల కేసులో మంగళవారం హైకోర్టు తీర్పు ఇవ్వనుంది. 2013లో దిల్‌సుఖ్‌నగర్‌లో పేలు ళ్లు చోటు చేసుకున్న విషయం విదితమే. 2013లో జరిగిన పేలుళ్లలో 18 మంది మృతి చెందారు, 130 మందికి గాయాలయ్యాయి. ఈ విషాద ఘటన నగర ప్రజలను భయభ్రాం తులకు గురిచేసింది. 2016లో ఎన్‌ఐఎ ఫాస్ట్‌ట్రాక్ కోర్టు యాసిన్ భత్కల్ సహా ఐదుగురికి ఉరిశిక్ష విధించింది. అయితే కింది కోర్టు తీర్పుపై నిందితులు హైకోర్టును ఆశ్రయించారు. ప్రధాన నిందితుడు రియాజ్ భత్కల్ ఇప్పటికి పరారీలో ఉన్నాడు. 21న ఫిబ్రవరి 2013లో దిల్‌సుఖ్‌నగర్ పేలుళ్లు సంభవించాయి. ఎన్‌ఐఎ రంగంలోకి దిగి విచారణ జరిపింది. విచారణలో 157 మంది సాక్ష్యాలను

మిగతా 2లో

## వెయి కోట్ల ఆస్తులకు శాశ్వత హక్కులు మీవే - నారా లోకేష్



- అభివృద్ధికి చిరునామాగా మారుస్తా..!
- ఆ నిర్ణయమే నా జీవితాన్ని మార్చేసింది..!
- భారీ మెజారిటీతో గెలిపించడం వల్లే పెద్దఎత్తున అభివృద్ధి జూన్ నుంచి అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులు ప్రారంభిస్తాం..!
- మీరు నా గౌరవం, పరువు నిలబెట్టారు..
- మీ కోసం అహర్నిశలు శ్రమిస్తా..
- 3వరోజు మన ఇల్లు - మన లోకేష్ కార్యక్రమంలో మంత్రి లోకేష్

2

## అమరావతిలో గ్లోబల్ మెడ్‌సిటీ ఏర్పాటు చేస్తాం : సీఎం చంద్రబాబు



**అమరావతి :** అమరావతిని గ్లోబల్ మెడిసిటీగా తీర్చిదిద్దుతామని వెల్లడించారు ఎంపి సిఎం చంద్రబాబు.. అంతర్జాతీయ వైద్య ప్రమాణాలతో చికిత్స అందించే హాస్పిటల్ప్ ను ఇక్కడకు తీసుకువస్తామని పేర్కొన్నారు.. రాజధాని అమరావతిలో గ్లోబల్ మెడ్‌సిటీని ఏర్పాటు చేయాలని భావిస్తున్నా మని తెలిపారు. అలాగూ రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో 100 నుంచి 300 పడకల ఆస్పత్రుల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు.ఎపి సచివాలయంలో నేడఆయన వైద్యం, ఆరోగ్యం పై మీడియా ఎదుట

మిగతా 2లో

## అడవి తల్లి బాటతో గిరిజన గ్రామాలకు మహర్దశ

2లో



## తెలంగాణలో 42 శాతం బిసి రిజర్వేషన్‌లకు కేంద్రం మద్దతు తెలుపాలి



- నిరుద్యోగ యువత కోసం రాజీవ్ యువ వికాసం తెచ్చాం
- ఏడాదిలో 69 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం
- అభాగ్యుల అభ్యున్నతిలో తెలంగాణ రోల్ మోడల్
- డెహ్రాడూన్ చింతన్ శివిర్‌లో మంత్రులు పొన్నం, సీతక్క

**హైదరాబాద్ :** బిసి,ఎస్‌సి, ఎస్‌టి, మైనారిటీ నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపర్చడానికి తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రాజీవ్ యువ వికాసం పథకాన్నీ ప్రారంభించిందని బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మొదటి ఏడాది రూ. 6 వేల కోట్లతో 4 లక్షల మందికి ఆర్థిక వృద్ధి సాధించడానికి 50 వేల నుండి 4 లక్షల వరకు ఆర్థిక సహాయం అందజేసి వారికి జీవనోపాధి కల్పిస్తుందని తెలిపారు. సామాజిక న్యాయం, సాధికారత పై కేంద్ర సామాజిక న్యాయ మంత్రి డా. వీరేంద్ర కుమార్ అద్యక్షతన డెహ్రాడూన్ లో రెండు రోజుల చింతన్ శివిర్ కార్యక్రమం సోమవారం ప్రారంభమయ్యింది. ఈ కార్యక్రమంలో రాష్ట్రం నుండి మంత్రులు పొన్నం ప్రభాకర్ ,సీతక్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రసంగిస్తూ రాష్ట్రంలో

మిగతా 2లో



## అధికారులే నిజమైన అంధులు.. హైకోర్టు సీరియస్

**హైదరాబాద్ :** వికలాంగుల సంక్షేమ శాఖ అధికారులపై హైకోర్టు సీరియస్ అయింది. అంధులను కోర్టుల చుట్టూ తిప్పుతు న్నారని మండిపడింది. వికలాంగులు బాధితులు కాదని, అధికారులే నిజమైన అంధులు అని జస్టిస్ భీమపాక నగేశ్ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ దివ్యాంగుల శాఖ అధికారుల తీరుపై ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. అంధులను కోర్టుల చుట్టూ తిప్పడంపై మండిపడ్డారు. కొందరు అధికారుల తీరు వల్ల అంధుల ఉద్యోగ జీవితం మసకబారుతోం దని అన్నారు. తమను అన్యాయంగా ఉద్యోగం నుంచి తొలగించా రంటూ కొందరు అంధులు హైకోర్టును ఆశ్రయించారు. వేర్వేరు కారణాలతో తొలగించడంపై ఎనిమిదేళ్లుగా వారు న్యాయపో రాటం చేస్తున్నారు. వారంతా కోర్టుల చుట్టూ తిరగడానికి కారణమైన అధికారులపై విచారణ

మిగతా 2లో

# దేశ వ్యాప్త కులగణన అత్యవసరం

కమిటీల పునర్వ్యవస్థీకరణ జరిగింది. ఈ విషయంలో నిర్మాణాత్మకంగా వ్యవహరించాం. అంతకు ముందు పలు డిసిసిలలో అగ్రవర్ణాల ఆధిపత్యం ఉండేది. అయితే ఇప్పుడు భిన్నంగా ఉంది. మూడింట రెండొంతుల డిసిసిలకు బడుగు బలహీన వర్గాల వారి నాయకత్వం వచ్చింది. సంస్థ లో సరైన మార్పులు చేర్పుల విషయంలో తమ పార్టీ అధ్యక్షులు ఖర్గే నుంచి, తన నుంచి వెలువడ్డ నిర్దిష్ట సూచనల మేరకు ఈ పరివర్తన జరిగిందన్నారు. బీహార్‌కు ఘన చరిత్ర ఉంది. స్వాతంత్రోద్యమ కాలం నుంచి కూడా ఇది మౌలిక రాజకీయ మార్పుల నేలగా నిలిచింది. ఈ కోణంలోనే బీహార్ పట్ల తమ పార్టీ ప్రాధాన్యత సాగుతుందన్నారు. మోడీ సర్కారు వైఖరి పూర్తిగా బిలియనీర్ల ప్రయోజనాల యావలోనే సాగుతుందని విమర్శించారు.

**దేశవ్యాప్త పరివర్తనకు బీహార్ నుంచే శ్రీకారం**

దేశవ్యాప్త మార్పునకు అవసరం అయిన పరిణామం బీహార్ నుంచే నెలకొంటుందని రాహుల్ స్పష్టం చేశారు. కొద్ది నెలలుగా రాహుల్ బీహార్ కేంద్రీకృతంగా పలు మార్లు పర్యటనలు జరిపారు, బెగుసరాయ్‌కు వెళ్లారు. వలసలు ఆపండి, ఉపాధి కల్పించండనే నినాదంతో ఆయన పర్యటన సాగింది. బీహార్‌లోని యువత ఇక్కడి నిరుద్యోగం , కరువు ఇతర సమస్యలపై స్పందించి చేపట్టిన పాదయాత్రలో రాహుల్ కూడా పాల్గొన్నారు. బెగుసరాయ్ కాంగ్రెస్ విద్యార్థి విభాగం నేత కన్హయ్య కుమార్ నేత. ఇక్కడ బహిరంగ సభ జరగలేదు. అయితే వేలాది మంది యువజన కార్యకర్తలతో కలిసి రాహుల్ ఇక్కడ పాదయాత్రలో పాల్గొన్నారు. పలువురు టీ షర్టులు ధరించి యాత్రలో చేరారు, ఆ తరువాత పాట్నాలో జరిగిన సభలో రాహుల్ 40 నిమిషాల పాటు మాట్లాడారు. రాజ్యాంగ పరిరక్షణ తక్షణ అవసరం అని పిలుపు నిచ్చారు.

రాజ్యాంగం కేవలం బుక్ కాదని, తరతరాలుగా అంతర్లీనంగా సాగే ప్రధాన ఇతివృత్తం అని తేల్చిచెప్పారు. సత్యానికి కట్టుబడని సావర్కర్ వంటి వారి నుంచి స్ఫూర్తి పొందిన పార్టీ బిజెపి అని, దీనికి మూలం ఆర్ఎస్ఎస్ అని విమర్శించారు. సత్యం విశ్వసించే నెహ్రూ గాంధీ వంటి వారి సిద్ధాంతాలకు భిన్నంగా వర్తమాన చరిత్రను బిజెపి నెలకొల్పుతోందని విమర్శించారు.

లోక్‌సభలో అనుకున్న 400 సీట్లు తెచ్చుకుని ఉంటే మోడీ ఏకంగా రాజ్యాంగానికి ద్రోహం చేసేవారని, తిరగరాసేవారని , తక్కువ బలంతో ఇప్పుడు ఆయన ఆటలు సాగకుండా పోయ్యాయని తెలిపారు. దేశ వ్యాప్త కులగణన అత్యవసరం.

**అవలక్షణ నిర్ధారణకు ఎక్స్‌రే**

శరీరంలో ఎక్కడ అవలక్షణం ఉందనేది తేల్చుకోవడానికి ఎక్స్ రే అవసరం. అదే విధంగా కులగణనతో సామాజిక అన్యాయం గురించి తేటతెల్లం అవుతుంది. అయితే ఎక్కడ తమ తప్పుడు పనులు వెలుగులోకి వస్తాయో అనే భయంతో మోడీ ప్రభుత్వం కులగణనకు వ్యతిరేకంగా ఉందని, అట్టడుగు వర్గాల బలోపేతాన్ని వివిధ సాకులతో అడ్డుకొంటోందని విమర్శించారు. 50 శాతం పరిమితి అనే అడ్డంకులను తొలిగించుకోవల్సి ఉంటుంది. అణగారిన వర్గాలకు రిజర్వేషన్ల కోటా పెరగాల్సి ఉంది. ఇదే విషయాన్ని తాను పార్లమెంట్‌లో ప్రధాని మోడీకి చెప్పానని, ధైర్యముంటే కోటా పరిధి పెంచాలని అప్పుడు తాము కూడా చేయాల్సింది చేస్తామని ప్రతిపాదించినట్లు వివరించారు. అయితే యధావిధిగా మోడీ నుంచి ఎటువంటి స్పందన లేదని తెలిపారు. తాను పాదయాత్రల దశల్లో పలువురు మెడికల్, ఇంజనీరింగ్ గ్రాడ్యుయెట్లతో మాట్లాడానని వారి సాథకబాధకాలు తెలుసుకున్నానని రాహుల్ వివరించారు. ప్రస్తుత వ్యవస్థ ప్రతిభకు, సమర్థతకు పట్టం కట్టడం లేదని అనేక మంది చెప్పారని , వ్యవస్థలో మార్పు అనివార్యం అన్నారు. కేవలం అతి కొద్ది మంది గుప్పిట్లో వ్యవస్థ కేంద్రీకృతం అయి ఉంటే ఇక పరిపూర్ణ న్యాయం కుదురుతుందా? అని ప్రశ్నించారు.

**తెలంగాణ ప్రభుత్వానికి అభినందనలు**

సమాజంలోని నిజస్వరూపాన్ని, అన్ని వర్గాల న్యాయాన్ని బేరీజు వేసేందుకు తెలంగాణ రాష్ట్రంలోని తమ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన చర్యలు అభినందనీయం అని రాహుల్ ప్రశంసించారు. అక్కడ అణగారిన వర్గాల అభ్యున్నతికి సరైన విధంగా సాధికారతకు కులాల వారి సమగ్ర సర్వే నిర్వహించారని తెలిపారు. అవసరం అయిన వర్గాల సాధికారికత అత్యవసరం. ఇందుకు సరైన శాస్త్రీయ ప్రాతిపదిక ఉండాలి. ఈ దిశలోనే తెలంగాణలోని తమ ప్రభుత్వం సర్వే చేపట్టిందని ఆయన కితాబు ఇచ్చారు.

# వెయి కోట్ల ఆస్తులకు శాశ్వత హక్కులు మీవే -నారా లోకేష్

**మంగళగిరి :** భారతదేశంలోనే మంగళగిరిని అభివృద్ధికి చిరునామాగా మారుస్తా, మంగళగిరిని నెం.1గా తీర్చిదిద్దేందుకు ప్రజలందరి సహకారం కావాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మన ఇల్లు %-% మన లోకేష్ కార్యక్రమంలో భాగంగా యర్రబాలెం డాన్ బాస్కో స్కూలు ఆవరణలో సోమవారం మధ్యాహ్నం తాడేపల్లి మండల పరిధిలోని పెనుమాక, ఉండవల్లి, ఇప్పటం ప్రజలకు పట్టాలను అందజేశారు.

ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ%ొ% నివసిస్తున్న ప్రాంతంలోనే పట్టాలు ఇవ్వాలన్నది దశాబ్దాలుగా మీ అందరి కల. గతంలో ఒక్కొక్కరికి జిరాక్స్ పేపర్లకే 10వేలకు పైగా ఖర్చయ్యాయి, చెప్పులరిగాయి. ఇవన్నీ చూసి మీకు పట్టాలిప్పిస్తానని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చాను. ఇక్కడ మూడురకాల భూములున్నాయి. తొలివిడతలో 3వేలమంది పట్టాలిస్తున్నాం. 2వ విడతలో ఎండోమెంట్, రైల్వే భూముల్లో నివసించేవారికి పట్టాలిస్తాం. అటవీ, ఇరిగేషన్ భూములు టైం పడుతుంది, 3వవిడతలో అందజేస్తాం. ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన 10నెలల్లోనే గౌరవంగా మీకు ఇంటిపట్టాలు అందజేస్తున్నా. ఇచ్చిన మాట ప్రకారం 3వేలమందికి బట్టలుపెట్టి మరీ పట్టాలను అయిదురోజులపాటు నిలబడి ఇస్తున్నా, అది మీపై నాకున్న చిత్తశుద్ధి, కమిట్ మెంట్.

**ఆ నిర్ణయమే నా జీవితాన్ని మార్చేసింది..!**

ఒక నిర్ణయం జీవితాన్ని మార్చేస్తుందని పెద్దలు అంటారు, నా జీవితాన్ని కూడా ఒక నిర్ణయం మార్చేసింది. ఆ నిర్ణయమే మంగళగిరిలో పోటీచేయడం. 2019 ఎన్నికల్లో 21రోజుల ముందు టిడిపి అభ్యర్థిగా మీ ముందునిలబడ్డా%ొ% ఒకరినొకరు అర్థం చేసుకునేలోపే ఎన్నికలైపోయాయి, 5300 ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యా%ొ% మొదటిరోజు బాధ కలిగింది. రెండోరోజు నుంచి నాలో కసి పెరిగింది. మంగళగిరి ప్రజలకు సేవచేయాలి, మంగళగిరి ప్రజల మనసు గెల్చుకోవాలన్న లక్ష్యంతో ఆనాటి నుంచి పనిచేశా. మీ ఆరోగ్యం కోసం ఎన్టీఆర్ సంజీవని పథకాన్ని ప్రవేశపెట్టాం, ఈరోజుకు కూడా ఉచితంగా మందులు ఇస్తున్నాం. మహిళలు సొంతకాళ్లపై నిలబడేందుకు కుట్టుశిక్షణ ఇచ్చి, మిషన్లు అందజేసి పని కల్పిస్తున్నాం. పిల్లలు ఆడుకునేందుకు సొంత నిధులతో క్రీడాప్రాంగణం ఏర్పాటుచేయడంతోపాటు మంగళగిరి ప్రీమియం లీగ్ కూడా ప్రవేశపెట్టాం. ఊళ్లలో పేద ఇళ్లలో పెళ్లిళ్లకు జరిగితే బట్టలు పెట్టాం. కోవిడ్ సమయంలో ఆక్సిజన్, మందులు అందజేశాం. అమెరికా డాక్టర్లతో టెలిమెడిసిన్ అందజేశాం. ఇలా 26 సంక్షేమ కార్యక్రమాలు చేశాను.

**ఈనెల 13 వంద పడకల ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన**

రచ్చబండలో మీ అందరికీ చెప్పా, నేను ఓడిపోయిన సంఖ్యలో పదిరెట్ల మెజారిటీ 53వేలతో గెలిపించండి, మీ కోసం పోరాడతాను, మీరిచ్చే మెజారిటీ కొండంత బలం ఇస్తుందని చెప్పా. మంగళగిరి అభివృద్ధి కోసం బాబు, పవనన్న తో పోరాడతానని హామీ ఇచ్చా. భారీ మెజారిటీతో గెలిపించబట్టే ఈరోజు నేను తీసుకెళ్లే ప్రతిపాదనలకు ఎటువంటి చర్చలేకుండా ఆమోదం తెలుపుతున్నారు. 2వ కేబినెట్ మీటింగ్ లోనే వందపడకల ప్రభుత్వాసుపత్రి నిర్మాణానికి అప్రూవల్ వచ్చింది, ఈనెల 13వతేదీన ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్నాం.

**మీ దెబ్బకు అవతలి నుంచి సౌండ్ లేదు..!**

నేను ఓడిపోయినపుడు అందరూ ఎగతాళి చేశారు. ఇటీవల ఎన్నికల్లో మీరు కొట్టిన దెబ్బకు అక్కడనుంచి సౌండ్ లేదు. ఎన్నికలపుడు అందరూ సర్వేలు చేస్తారు. టిడిపిలో సర్వేలో కూడా కుప్పంకంటే మంగళగిరి వెనకబడి ఉంది. ఎన్నికలయ్యాక బాబును కలిశా, మీకన్నా ఒక్క ఓటు అయినాఎక్కువ వస్తుందని చెప్పా. చెప్పినట్లే అత్యధికంగా 91వేల మెజారిటీతో గెలిచా. ఇంటిపట్టాలతో పాటు భూగర్భ డ్రైనేజి, నీరు, భూగర్భ గ్యాస్, కరెంటు కార్యక్రమాలు కూడా చేపట్టాం, టెండర్లు నడుస్తున్నాయి.

జూన్ నుంచి పనులు ప్రారంభమవుతాయి. నియోజకవర్గ వ్యాప్తంగా పార్కులు, చెరువులు అభివృద్ధి చేయాలని నిర్ణయించా. 8వతేదీన మొదటి పార్కు మంగళగిరిలో ప్రారంభిస్తున్నా. మంగళగిరి నియోజకవర్గంలో 45 పార్కులు, 35 కమ్యూనిటీ హాళ్లు నిర్మించబోతున్నాం, 6చెరువులు అభివృద్ధి చేయబోతున్నాం. లక్ష్మీనరసింహస్వామి గుడిని కూడా అభివృద్ధి చేయాలని నిర్ణయించాం. మహా ప్రస్థానం పేరుతో శ్మశానాలు కూడా అభివృద్ధి చేస్తున్నాం. పద్ధతి ప్రకారం చేయాలనే ఉద్దేశంతో ఆచితూచి అడుగులు వేస్తున్నాం.

**మీ నమ్మకాన్ని నిలబెట్టుకుంటా**

మంగళగిరిలో ప్రత్యేకహామీలు ఇచ్చాను, ఒక్కొక హామీ నెరవేరుస్తూ వెళ్తున్నా. మంగళగిరి పుణ్యమా అని రాష్ట్రమంతటా అభివృద్ధి చెందుతోంది. మంగళగిరి కోసం నేను రూపొందించిన శాశ్వత పట్టాల పంపిణీ కార్యక్రమం రాష్ట్రమంతటా అమలుచేసే పరిస్థితి వచ్చింది. అన్ని నియోజకవర్గాల్లో శాసనసభ్యులతో వత్తిడి పెరిగిందని రెవిన్యూ మంత్రి చెప్పారు. మీ పట్టాలు రెగ్యులరైజ్ చేస్తామని నేను చెప్పినపుడు అవుతుందా,లేదా అని మీరు అనుమానపడి ఉండవచ్చు. చిత్తశుద్ధితో మీ కోసం పనిచేశాం. టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, అధికారులు మీ వద్దకు వచ్చి కొలతలు తీసుకున్నారు. ఎవరి వద్దా ఒక్క టీకానీ, ఒక బాటిల్ నీళ్లుకానీ తాగలేదు. ఒక్కరూపాయి తీసుకోకుండా 3వేల కుటుంబాలకు వెయ్యికోట్ల విలువైన భూములకు శాశ్వత హక్కు కల్పిస్తున్నాం. ఇది ఎన్ డిఏ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి. ప్రజలంతా దీనిని గుర్తుపెట్టుకోవాలి. భారీ మెజారిటీతో గెలిపించి నాపై బాధ్యత పెంచారు. మీ నమ్మకాన్ని నిలబెట్టుకుంటా.

**నెం.1గా మార్చేందుకు ప్రజల సహకారం కావాలి**

స్వచ్ఛ మంగళగిరి పేరుతో కార్యక్రమం చేపట్టాం. ప్రతిరోజు పారిశుద్ధ్య కార్మికులు ప్రతిగడపకు వచ్చి చెత్తను ఎప్పటికప్పుడు తొలగిస్తున్నారు. ఎంటిఎంసి పరిధిలో వెయ్యిటన్నుల చెత్త బయటకువచ్చింది. చెత్త రోడ్లపై వేయొద్దని ప్రజలను కోరుతున్నా. స్వచ్ఛతలో మంగళగిరి నెం.1 కావాలి. ఒక ఏడాది ఓపికపడతా., ఆ తర్వాత నేను చెత్తవేసినవారిని ఇంటికివెళ్లి చెత్తఎత్తుతా. అన్నిరంగాల్లో మంగళగిరిని నెం.1గా మార్చేందుకు ప్రజల సహకారం కావాలి. మీకోసం అహర్నిశలు కష్టపడతా, ఆదర్శంగా తీర్చిదిద్దుతా. నా గౌరవం నిలబెట్టారు, పరువు కాపాడారు. అందుకే మంగళగిరి ప్రజలను నా గుండెల్లో పెట్టుకొని చూసుకుంటా, మంగళగిరి నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడతానని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీ పద్మశాలి వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ న%శీ%దం అబద్దయ్య టిడిపి గుంటూరు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, టీటీడీ బోర్డు మెంబర్ శ్రీమతి తమ్మిశెట్టి జానకి దేవి ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ ఏపీ ఎంఎస్డిసి చైర్మన్ మంగళగిరి నియోజకవర్గ జనసేన ఇన్చార్జి చిల్లపల్లి శ్రీనివాసరావు, ఇంకా పలువురు టిడిపి కూటమి నేతలు పాల్గొన్నారు.

**భార్యకు ప్రేమతో..**

ఆంధ్రప్రదేశ్ పద్మశాలీ వెల్ఫేర్ అండ్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య ఆధ్వర్యంలో మంగళగిరి తెనాలి రోడ్డు, బాప్టిస్ట్ చర్చి వద్ద జొన్నాదుల శ్రీనివాసరావు , జొన్నాదుల సాయికుమార్ లు నూతనంగా ఏర్పాటుచేసిన సాయిప్రియ హ్యాండ్లూమ్స్ షోరూమ్ ను లాంఛనంగా లోకేష్ ప్రారంబించారు.. వేద మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల మధ్య రిబ్బన్ కట్ చేసి షోరూమ్ ను ఆరంబించారు.. ఈ సందర్భంగా తన భార్య కోసం మంగళగిరి చేనేత చీరను కొనుగోలు చేశారు నారా లోకేష్ . ఈ కార్యక్రమంలో శాసనమండలి చీఫ్ విప్ పంచుమర్తి అ

# అడవి తల్లి బాటతో గిరిజన గ్రామాలకు మహర్ధశ

**పెదపాడు గ్రామంలో గిరిజనాభివృద్ధికి శ్రీకారం**

**చుట్టిన ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్**

**రూ. 2.12 కోట్ల అంచనా వ్యయంతో బీటీ రోడ్డు**

**నిర్మాణానికి శంకుస్థాపన**

**పెదపాడులో గిరిజనులతో ముఖాముఖి**

**ఆరు నెలల్లో 12 అభివృద్ధి కార్యక్రమాల పూర్తికి హామీ**

విశాఖపట్నం- గిరిజన గ్రామాల అభివృద్ధికి లక్ష్యంగా ఉప ముఖ్యమంత్రివ పవన్ కళ్యాణ్ అడవి తల్లి బాట కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. సోమవారం అల్లూరి సీతారామరాజు జిల్లా, డుంబ్రిగూడ మండల పరిధిలోని పెదపాడు గ్రామంలో తారు రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రధాన మంత్రి జన్ మన్ పథకం ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పీవీటీజీ గ్రామాల్లో అభివృద్ధికి బాటలు వేస్తూ ఈ కార్యక్రమానికి రూపకల్పన చేసింది. అడవి తల్లి బాట కార్యక్రమం ద్వారా గిరిజన గ్రామాల్లో రహదారులు, డ్రెయిన్లతో పాటు పాఠశాలలు, తాగునీటి సౌకర్యం, ఆరోగ్య కేంద్రాలు, అంగన్వాడీ కేంద్రాలు నిర్మాణం తదితర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంతో గిరిజన గ్రామాలకు మహర్ధశ పట్టనుంది. అడవితల్లి బాట కార్యక్రమంలో భాగంగా చాపరాయి నుంచి పెదపాడు వరకు 2.2 కిలోమీటర్ల మేర బీటీ రోడ్డును రూ. 2.12 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్నారు.

**- 12 సమస్యలు.. ఆరు నెలల గడువు...**

అడవితల్లి బాట కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన అనంతరం పెదపాడు గ్రామస్తులతో పవన్ కళ్యాణ్ ముఖాముఖీ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆ గ్రామానికి చెందిన పాంగి మాధురి (మ్యాగీ) అనే మహిళ సౌకర్యాలు లేక తాము పడుతున్న ఇబ్బందులు గ్రామస్తుల తరఫున పవన్ కళ్యాణ్ కి తెలియజేస్తూ అర్జీ సమర్పించారు. గ్రామానికి ప్రధాన సమస్య అయిన రహదారి నిర్మాణంతోపాటు చాపరాయి గడ్డ వద్ద బ్రిడ్జి నిర్మించాలని కోరారు. వర్షాకాలంలో గడ్డ పొంగితే రెండు, మూడు వారాలు బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోతాయని వాపోయారు. వాటితోపాటు తాగు నీరు, పాఠశాల భవనం నిర్మాణం, గ్రామంలో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణం, అంగన్వాడీ కేంద్రానికి సొంత భవనం, డ్రైనేజీ, కమ్యూనిటీ హాల్, రచ్చబండ నిర్మాణంతో పాటు లైబ్రరీ, విలేజ్ హెల్త్ క్లినిక్, సెల్ టవర్ నిర్మించాలంటూ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ.. పెదపాడు గ్రామస్తులు కోరిన ప్రతి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గ్రామస్తులు కోరిన 12 అభివృద్ధి కార్యక్రమాలను ఆరు నెలల్లో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. గౌరవ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి సహకారంతో, ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారు గిరిజనుల అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు స్పష్టం చేశారు. ఓట్లు వేసినా వేయకపోయినా గిరిజనులకు అండగా నిలబడడం మన బాధ్యత అని అడగగానే నిధులు విడుదల చేశారు. పోరాట యాత్ర సమయంలో కురిడి గ్రామానికి కాలినడకన వెళ్లడం వల్ల గిరిజనులు పడుతున్న కష్టం తెలిసిందని.. అప్పుడే గిరిజన గ్రామాల అభివృద్ధికి నా వంతు కృషి చేయాలని నిర్ణయించుకున్నట్టు చెప్పారు.

**మా దేవుడు.. మా గ్రామానికి వచ్చాడు..**

అడవితల్లి బాట కార్యక్రమానికి శ్రీకారం చుట్టేందుకు పెదపాడుకు వచ్చిన పవన్ క కి స్థానిక గిరిజనులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. గ్రామ శివారుకి ఎదురువచ్చిన గిరిజన మహిళలు మా కష్టాలు తీర్చే మా దేవుడు.. మా గ్రామానికి వచ్చాడు అంటూ గిరిజన తెగకు చెందిన కోది భాషలో పాటలు పాడుతూ.. హారతులతో స్వాగతం పలికారు. ప్రకృతి ఒడి నుంచి సేకరించిన పూలతో దండలు చేసి ఆయనకు వేశారు. గ్రామ శివారు నుంచి పెదపాడు మహిళలు సంప్రదాయ థింసా నృత్యంతో గ్రామంలోకి ఆహ్వానించారు. శ్రీ పవన్ కళ్యాణ్ గారు వారితో పాటు కాలనడకన పెదపాడుకు చేరుకున్నారు. అనంతరం శాస్త్రోక్తంగా అడవితల్లి బాట కార్యక్రమంలో భాగంగా రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

**గిరిజన ఉత్పత్తుల పరిశీలన**

గ్రామ పర్యటనలో భాగంగా గిరిపుత్రులు తమ ప్రాంతంలో సేంద్రీయ పద్దతిలో పండించే గిరిజన ఉత్పత్తులతో ఏర్పాటు చేసిన ప్రదర్శనను తిలకించారు. చింతపండు, పనస, అడ్డకాయ పిక్కలు, శనగకాయలు, చేమగడ్డలు, జీడి పిక్కలతో పాటు చిరు, కాఫీ గింజలను పరిశీలించారు.

**౨ గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహార కిట్ల పంపిణీ**

పెదపాడు గ్రామ పర్యటనలో భాగంగా అద్దె ఇంట్లో నిర్వహిస్తున్న మినీ అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించారు. అంగన్వాడీ కేంద్రంలో చదువుకుంటున్న చిన్నారులతో ముచ్చటించి వారికి పుస్తకాలు, స్వీట్లు పంచారు. మినీ అంగన్వాడీ కేంద్రం పరిధిలో ఉన్న గర్భిణులు, బాలింతలకు గుడ్లు, పాలు, రాగిపిండి, వేరుశనగ చిక్కీ, బాలామృతం, ఎండు ఖర్జూరంతో కూడిన పౌష్టికాహార కిట్లను పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలో జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులతో కలసి మొక్కలు నాటారు.

**కురుడి గ్రామస్తుల కృతజ్ఞతలు**

ప్రజా పోరాటయాత్ర సమయంలో తమ గ్రామానికి వచ్చి సమస్యలు తెలుసుకోవడంతో పాటు అధికారంలోకి వచ్చిన వెంటనే గుర్తు పెట్టుకుని మరీ సమస్యలు పరిష్కారానికి కృషి చేసిన పవన్ ని కురిడి గ్రామస్తులు కలిసి.. ధన్యవాదాలు తెలియజేశారు. పోరాట యాత్రలో పవన్న ష్టికి సమస్యలు తీసుకువచ్చిన గిరిజన మహిళ శ్రీమతి రాములమ్మను చూడగానే గుర్తుపట్టి ఆప్యాయంగా పలుకరించి హత్తుకున్నారు. ఇన్నేళ్లు గడచినా తమను గుర్తు పెట్టుకుని ఆప్యాయంగా పలుకరించడంతో కురిడీ గ్రామస్తులు భావోద్వేగానికి గురయ్యారు.

పోరాట యాత్ర సమయంలో మార్షల్ ఆర్ట్స్ లో శిక్షణ తీసుకుంటున్న ట్టిబాబు అనే యువకుడు పవన్ కళ్యాణ్ ని కలవగా తన వంతు ప్రోత్సాహం అందించారు. సోమవారం పెదపాడు గ్రామంలో పవన్ కళ్యాణ్ ని చిట్టిబాబు కలిసి ఇటీవల థాయ్ ల్యాండ్ వేదికగా జరిగిన అంతర్జాతీయ స్థాయి పోటీల్లో తానుసాధించిన విజయాలను ఆయనకు వివరించారు.

**చాపరాయి గెడ్డలో నడుస్తూ.. సమస్యలు వింటూ..**

పెదపాడు నుంచి తిరుగు ప్రయాణంలో పోతంగి గ్రామ పంచాయతీ పరిధిలోని 8 గ్రామాల ప్రజలు వన్ కళ్యాణ్ ని కలిసి సమస్యలపై అర్జీ ఇచ్చారు. చంపపట్టి గెడ్డ మీద ఉన్న బ్రిడ్జి హుదూద్ తుపాన్ సమయంలో ధ్వంసం అయ్యిందని, ఇప్పటి వరకు పునర్నిర్మాణం చేపట్టలేదని చెప్పారు. గెడ్డ పొంగినప్పుడు బాహ్యప్రపంచంతో సంబంధాలు తెగిపోతున్నాయని, గర్భిణులు, ఆనారోగ్య పీడితులను అత్యవసరంగా ఆసుపత్రికి తీసుకువెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నామంటూ ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజనులతో పాటు చాపరాయిలో నడుస్తూ ఆయా గ్రామాల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. బ్రిడ్జి నిర్మాణం ప్రక్రియ తక్షణం చేపట్టేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

**అడ్డాకుల టోపీ ధరించి.. కోది భాషలో ప్రసంగించి..**

గిరిజన గ్రామాలను అభివృద్ధి బాట పట్టించేందుకు అల్లూరి సీతారామరాజు జిల్లా పర్యటకు వచ్చిన పవన్ కళ్యాణ్ ద్యంతం అడవి బిడ్డలతో మమేకం అయ్యారు. గిరిజన సంప్రదాయ కోదీ భాషలో పెదపాడు గ్రామస్తులు స్వాగత సత్కారాలు చేయగా, పవన్ కళ్యాణ్ కూడా కోదీ భాష తెలుసుకుని.. అదే భాషలో ప్రసంగించి అందర్నీ ఆశ్చర్య పరిచారు. కోదీ భాషలోనే పెదపాడు, కురిడీ గ్రామస్తులకు ధన్యవాదాలు తెలిపారు. కోదీ భాషలోనే వారు తన ఎదుట ఉంచిన 12 సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అంతకు ముందు మండుటెండలో తనకు స్వాగతం పలికేందుకు వచ్చి.. తనతోపాటు నడిచిన అలసిన గిరిజన మహిళలకు వాహన శ్రేణి నుంచి తాగునీటి సీసాలు తెప్పించి స్వయంగా అందజేశారు. పెదపాడుకు చెందిన గిరిజనుడు అడ్డాకులతో స్వయంగా కుట్టిన టోపీని శ్రీ పవన్ కళ్యాణ్ గారికి అలంకరించారు.

ఈ గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో విద్యాబోధన తీరుని పరిశీలించారు. త్వరలో నూతన పాఠశాల నిర్మిస్తానని హామీ ఇచ్చి వారికి తమాషా పిట్టకథల పుస్తకాలు, స్వీట్లు పంచారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ శశిభూషణ్ కుమార్, కమిషనర్ కృష్ణ తేజ, అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, ఎస్పీ శ్రీ అమిత్ బర్దార్, అటవీశాఖ చీఫ్ కన్జర్వేటర్ శ్రీ బాలా నాయక్, జాయింట్ కలెక్టర్ శ్రీ అభిషేక్ గౌడ, ఆర్టీసీ రీజినల్ ఛైర్మన్ శ్రీ దొన్ను దొర, జనసేన నాయకులు శ్రీ వంపూరు గంగులయ్య, శ్రీ చెట్టి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు

# బాలికపై 22 మంది గ్యాంగ్ రేప్

రాత్రి హుకుల్ గంజ్, లల్లాపుర ప్రాంతాలకు చెందిన అనేక మందిని అరెస్టు చేశారు. నిందితుల్లో కొందరు మైనర్లు ఉన్నారని సమాచారం. అయితే పోలీసులు పూర్తి వివరాలు తెలుపడంలేదు. లైంగిక దాడి జరిగిందని మొదట్లో బాధితురాలుగానీ, ఆమె కుటుంబసభ్యులుగాని తెలుపలేదని, కానీ చివరికి లైంగిక దాడి జరిగిందని ఫిర్యాదు చేశారని స్థానిక సీనియర్ పోలీస్ అధికారి చంద్రకాంత్ మీనా తెలిపారు. బలాత్కారం ఫిర్యాదు ఏప్రిల్ 6న దాఖలయిందని కూడా ఆయన తెలిపారు.

# దిల్‌సుఖ్‌నగర్ బాంబు పేలుళ్ల కేసులో నేడు తీర్పు

రికార్డు చేసింది. ఈ ఘటనలో ఇండి యన్ ముజాహిద్ ఉగ్రసంస్థ సహ వ్యవస్థాపకుడు యాసిన్ భత్కల్ ప్రధాన నిందితుడిగా తేలింది. నిందుల్లో అసదుల్లా అక్తర్, వకాస్, తెహసీన్ అక్తర్, ఎజాజ్ షేక్, సయ్యద్ మక్బూల్‌ని నిందితులుగా గుర్తించారు. మూడేళ్లు ఈ కేసులు విచారించిన ఎన్ఐఏ స్పెషల్ కోర్టు విచారణ తర్వాత నిందితులకు మరణశిక్షను విధిస్తూ తీర్పును వెలువరించింది. ఈ కేసులో కీలకంగా వ్యవహరించిన యాసిన్ భత్కల్‌ను 2013లో నేపాల్ సరిహ ద్దుల్లో పట్టుకున్నారు. ఢిల్లీ, దిల్‌సుఖ్‌నగర్ పేలుళ్ల కేసు సహా పలు కేసుల్లో దోషిగా తేలగా తిహార్ జైలులో శిక్ష అనుభవిస్తున్నాడు.

# అధికారులే నిజమైన అంధులు... హైకోర్టు సీరియస్

సందర్భంగా న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఉద్యోగాల నుంచి తొలగించడంపై 2017లో అంధ ఉద్యోగులు హైకోర్టును ఆశ్రయించారు. సోమవారం ఆ పిటిషన్‌ను హైకోర్టు విచారించి పైవ్యాఖ్యలు చేసింది. అధికారుల పనితీరు, నిర్లక్ష్యం కారణంగా తాము ఎంతో నష్టపోయామని వికలాంగులు ఆవేదన చెందారు. మరోవైపు రాష్ట్రంలో వికలాంగులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించకుండా వారిని చిన్నచూపు చూస్తున్నారని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి నేతలు అన్నారు. రాష్ట్రంలో 30 లక్షల మంది దివ్యాంగులు అనేక సమస్యలతో అల్లాడిపోతూ దుర్భర జీవితాలు గడుపుతున్నా రని, తక్షణమే ప్రభుత్వం స్పందించి, వారి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నారు. అంతేకాదు రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే వికలాంగుల పెన్షన్ రూ.6 వేలకు పెంచుతామని, రాష్ట్రంలో వికలాంగుల అట్రాసిటీ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేస్తామని, మహిళా శిశు సంక్షేమ శాఖ నుంచి వికలాంగుల సంక్షేమ శాఖను వేరుచేసి ప్రత్యేక శాఖగా కొనసాగిస్తామ్మి హామీ.

# తెలంగాణలో 42 శాతం బిసి రిజర్వేషన్‌లకు కేంద్రం మద్దతు తెలుపాలి

పారదర్శకంగా కులగణన చేశామని బిసిలు 56 శాతం ఉన్నారని, వారికి రాజకీయ, విద్యా, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచడానికి అసెంబ్లీలో చట్టం చేశామని తెలిపారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం పరిధిలో ఉన్న ఈ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలుపాలని కోరారు. రాష్ట్రంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ,యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ లను ప్రభుత్వం స్థాపించిందని, విద్యకు ప్రజా పాలన ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం సంవత్సర కాలంలో 69 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసిందని, వివిధ కార్పొరేషన్ ల ద్వారా పెళ్లిళ్లకు ఆర్థిక సహాయం చేయడానికి కళ్యాణ లక్ష్మి,విదేశాల్లో చదువ్కునే విద్యార్థులకు ఓవర్సీస్ స్కాలర్షిప్ , గీతా కార్మికుల రక్షణకు సేఫ్టీ కిట్స్ , బిసి స్టడీ సర్కిల్ ల ద్వారా నిరుద్యోగ విద్యార్థులకు గ్రూప్స్ , బ్యాంక్ , డిఎస్సి శిక్షణ ఇస్తున్నట్టు తెలిపారు. తమ ప్రభుత్వం మహిళలకు రైతులకు పెద్ద పీట వేస్తుందన్నారు. మహిళలకు రాష్ట్ర వ్యాప్తంగా ఉచితంగా ఆర్‌టిసి ప్రయాణం అందిస్తున్నామన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం మహిళలకు ఎన్నో పథకాలు ప్రారంభించిందన్నారు. రైతులకు 2 లక్షల వరకు రైతు రుణమాఫీ ,సన్న వడ్ల కు 500 బోనస్, పంట నష్టపరిహారం, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, సన్న బియ్యం పంపిణీ, మహా లక్ష్మి ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 కి గ్యాస్ తదితర సంక్షేమ పథకాలు అందించడంతో పాటు పెట్టుబడులకు రాష్ట్రం అగ్రస్థానంలో ఉందన్నారు.

**అభాగ్యుల అభ్యున్నతిలో తెలంగాణ రోల్ మోడల్ -: సీతక్క**

అభాగ్యుల అభ్యున్నతిలో తెలంగాణ రాష్ట్రం రోల్ మోడల్ గా నిలుస్తుందని మంత్రి సీతక్క అన్నారు. సామాజిక న్యాయ సాధన దిశలోనే ప్రజా ప్రభుత్వం ప్రతి పైసా ఖర్చు చేస్తోందని వివరించారు. రాష్ట్రంలో వయోవృద్ధులు, దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్ల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రజా ప్రభుత్వం చేస్తున్న కృషి, అమలవుతున్న పథకాలను వివరించారు. ఆయా వర్గాల సంక్షేమానికి కేంద్ర సహకారాన్ని మంత్రి అభ్యర్ధించారు. తెలంగాణ ప్రభుత్వం సామాజిక న్యాయం కోసం చేస్తున్న కృషిని గుర్తు చేశారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ అవకాశాల్లో అన్ని వర్గాల ప్రజలకు సమాన అవకాశాలు కల్పించడమే సామాజిక న్యాయమని అన్నారు. 30 ఏండ్లుగా పెండింగ్ లో ఉన్న ఎస్సి వర్గీకరణ బిల్లును ఆమోదించినట్లు వెల్లడించారు. ఈ రెండు బిల్లులు సామాజిక న్యాయాన్ని అమలు చేసే దిశలో గొప్ప మైలు రాళ్లుగా నిలుస్తాయన్నారు. సంపన్నులు తినే సన్న బియ్యాన్ని ప్రజా పంపిణి వ్యవస్థ ద్వారా కోట్ల మంది ప్రజలకు అందిస్తున్నట్లు తెలిపారు.

# అనుమానాస్పద స్థితిలో ఉరేసుకుని వ్యక్తి మృతి

**- ఆచూకీ తెలిస్తే వివరాలు**

**తెలపండి షాద్ నగర్ పోలీసులు.**



**షాద్‌నగర్ సూర్య టుడే ప్రతినిధి (ఏప్రిల్ 7):** షాద్ నగర్ మున్సిపల్ పరిధిలో బుచ్చిగూడ అండర్ పాస్ దగ్గర గుర్తు తెలియని వ్యక్తి వయస్సు 35-40 సంవత్సరాలు బ్రిడ్జి సమీపంలో , నేషనల్ హైవే-44 బైపాస్ సర్వీస్ రోడ్డు పక్కన గల ఒక కానుగుచెట్టుకింద ఊరి వేసుకొని చనిపోవడం జరిగినది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం ఈవ్యక్తిని ఎవరైనా గుర్తుపట్టినచో షాద్‌నగర్ పోలీస్ స్టేషన్‌కు ఈ క్రింది నెంబర్ కు సెల్:: 9666712683- తెలియపరచాలన్నారు.

## ట్రాఫిక్ సిబ్బందిపైకి దూసుకెళ్లిన లారీ.. కానిస్టేబుల్ మృతి



**మియాపూర్, ఏప్రిల్ 8:** మియాపూర్ మెట్రో స్టేషన్ వద్ద లారీ బీభత్సం సృష్టించింది. విధుల్లో ఉన్న ముగ్గురు ట్రాఫిక్ కానిస్టేబుళ్లపైకి లారీ దూసుకెళ్లింది. దీంతో ఒకరు మరణించగా, మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. మియాపూర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు చెందిన కానిస్టేబుళ్లు సింహాచలం, రాజవర్ధన్, విజేందర్ సోమవారం రాత్రి 11 గంటల సమయంలో మెట్రో స్టేషన్ పిల్లర్ నంబర్ 600 వద్ద విధులు నిర్వహిస్తున్నారు. నో ఎంట్రీ వాహనాలను నియంత్రిస్తున్నారు. అదే సమయంలో కూకట్‌పల్లి భరత్ నగర్‌లో బియ్యం బస్తాలను అన్‌లోడ్ చేసిన ఓ లారీ.. మియాపూర్ వైపు అతివేగంగా వచ్చి ట్రాఫిక్ బూత్‌ను ఢీకొట్టింది. దీంతో అది అక్కడే విధులు నిర్వహిస్తున్న సిబ్బందిపై పడింది.హోంగార్డు సింహాచలం తలకు తీవ్రమైన గాయం కాగా, రాజవర్ధన్ కుడి చెయ్యి భుజంలో ఫ్రాక్చర్ అయింది. విజేందర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. క్షత గాత్రులను వైద్యం నిమిత్తం మదీనాగూడలోని ఓ ప్రైవేటు దవాఖానకు హాస్పటల్‌కు తరలించారు. చికిత్స పొందుతూ సింహాచలం మృతి చెందినట్లు ట్రాఫిక్ సీఐ తెలిపారు. మిగిలిన ఇద్దరూ గాయాలతో చికిత్స పొందుతున్నట్లు పేర్కొన్నారు. లారీ డ్రైవర్‌ను సదాశివపేటకు చెందిన శ్రీనివాస్‌గా గుర్తించారు. నిర్లక్ష్యం, అతి అతివేగం వల్లే ప్రమాదం జరిగిందన్నారు. మృతుడు సింహాచలం స్వస్థలం శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలస అని చెప్పారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## భారతదేశంలో అత్యంత అందమైన విమానాశ్రయాలు ఏవో తెలుసా?











ఒక్కోసారి గమ్యం కంటే ప్రయాణం చాలా అందంగా ఉంటుందని అంటారు. దేశంలో కొన్ని విమానాశ్రయాలు ఎంతో ఆందంగా, పర్యాటకులను ఆకర్షించేలా ఉన్నాయి. ఈ ప్రదేశాలకు ప్రయాణం చాలా సరదాగా, అందంగా ఉంటుంది. మీరు విమానాలలో ప్రయాణిస్తే, ఈ రోజు మనం భారతదేశంలోని కొన్ని అందమైన విమానాశ్రయాల గురించి తెలుసుకుందాం.

లెంగ్‌పుయ్ విమానాశ్రయం: లెంగ్‌పుయ్ విమానాశ్రయం మిజోరంలో ఉన్న చాలా అందమైన విమానాశ్రయం ఇది. ఈ ఎయిర్‌పోర్ట్ దాని అందానికి చాలా ప్రసిద్ధి చెందింది. ఈ విమానాశ్రయానికి సమీపంలో పెద్ద పర్వతాలు, పచ్చదనం అందరిని ఆకట్టుకుంటుంది.

లెంగ్‌పుయ్ విమానాశ్రయం: లెంగ్‌పుయ్ విమానాశ్రయం మిజోరంలో ఉన్న చాలా అందమైన విమానాశ్రయం ఇది. ఈ ఎయిర్‌పోర్ట్ దాని అందానికి చాలా ప్రసిద్ధి చెందింది. ఈ విమానాశ్రయానికి సమీపంలో పెద్ద పర్వతాలు, పచ్చదనం అందరిని ఆకట్టుకుంటుంది.

గగ్గల్ విమానాశ్రయం: హిమాలయ పర్వత శ్రేణుల ఒడిలో ఉన్న గగ్గల్ విమానాశ్రయం భారతదేశంలోని అందమైన విమానాశ్రయాలలో ఒకటి. ఈ విమానాశ్రయం ధర్మశాల నుండి 14 కిలోమీటర్ల దూరంలో 2525 అడుగుల ఎత్తులో ఉంది. ఈ విమానాశ్రయం అందాలను చూస్తుంటే మిగతా ప్రదేశాలన్నీ మర్చిపోతారు.

గగ్గల్ విమానాశ్రయం: హిమాలయ పర్వత శ్రేణుల ఒడిలో ఉన్న గగ్గల్ విమానాశ్రయం భారతదేశంలోని అందమైన విమానాశ్రయాలలో ఒకటి. ఈ విమానాశ్రయం ధర్మశాల నుండి 14 కిలోమీటర్ల దూరంలో 2525 అడుగుల ఎత్తులో ఉంది. ఈ విమానాశ్రయం అందాలను చూస్తుంటే మిగతా ప్రదేశాలన్నీ మర్చిపోతారు.

ర్ సావర్కర్ అంతర్జాతీయ విమానాశ్రయం, పోర్ట్ బ్లెయిర్: ఇది అండమాన్ -నికోబార్ దీవుల్లో ప్రధాన విమానాశ్రయం. ఇది దాని రాజధాని పోర్ట్ బ్లెయిర్‌లో ఉంది. దీనిని పోర్ట్ బ్లెయిర్ విమానాశ్రయం అని కూడా అంటారు. ఈ విమానాశ్రయం చుట్టూ చాలా పచ్చదనం ఉంటుంది. అటువంటి పరిస్థితిలో ఇక్కడ అందరిని ఆకట్టుకునేలా ఉంటుంది.

వీర్ సావర్కర్ అంతర్జాతీయ విమానాశ్రయం, పోర్ట్ బ్లెయిర్: ఇది అండమాన్ -నికోబార్ దీవుల్లో ప్రధాన విమానాశ్రయం. ఇది దాని రాజధాని పోర్ట్ బ్లెయిర్‌లో ఉంది. దీనిని పోర్ట్ బ్లెయిర్ విమానాశ్రయం అని కూడా అంటారు. ఈ విమానాశ్రయం చుట్టూ చాలా పచ్చదనం ఉంటుంది. అటువంటి పరిస్థితిలో ఇక్కడ అందరిని ఆకట్టుకునేలా ఉంటుంది.

కుషోక్ బకులా రిన్‌పోచే విమానాశ్రయం, లడఖ్: ఇది ప్రపంచంలోని ఎత్తైన విమానాశ్రయాలలో ఒకటి. ఇది సుమారు 3256 మీటర్ల ఎత్తులో ఉంది. ఈ విమానాశ్రయం నుండి చుట్టుపక్కల ప్రదేశాలు చాలా అందంగా ఉంటాయి. చూపురులను ఎంతగానో ఆకట్టుకుంటాయి. ఈ విమానాశ్రయం దాని అందమైన దృశ్యాల కారణంగా పర్యాటకులలో చాలా ప్రసిద్ధి చెందింది. ఈ ప్రాంతం చుట్టూ ఉన్న మంచుతో కప్పబడిన పర్వతాల అందమైన దృశ్యాలను మీరు చూడవచ్చు.

కుషోక్ బకులా రిన్‌పోచే విమానాశ్రయం, లడఖ్: ఇది ప్రపంచంలోని ఎత్తైన విమానాశ్రయాలలో ఒకటి. ఇది సుమారు 3256 మీటర్ల ఎత్తులో ఉంది. ఈ విమానాశ్రయం నుండి చుట్టుపక్కల ప్రదేశాలు చాలా అందంగా ఉంటాయి. చూపురులను ఎంతగానో ఆకట్టుకుంటాయి. ఈ విమానాశ్రయం దాని అందమైన దృశ్యాల కారణంగా పర్యాటకులలో చాలా ప్రసిద్ధి చెందింది. ఈ ప్రాంతం చుట్టూ ఉన్న మంచుతో కప్పబడిన పర్వతాల అందమైన దృశ్యాలను మీరు చూడవచ్చు.

దబోలిమ్ విమానాశ్రయం, గోవా: ఈ విమానాశ్రయాన్ని గోవా అంతర్జాతీయ విమానాశ్రయం అని కూడా అంటారు. ఈ విమానాశ్రయం దబోలిమ్ గ్రామంలో ఉంది. ఈ విమానాశ్రయం సముద్ర తీరంలో ఉంది. దాని స్థానం కారణంగా ఇది భారతదేశంలోని అందమైన విమానాశ్రయాలలో ఒకటిగా పరిగణిస్తారు.

దబోలిమ్ విమానాశ్రయం, గోవా: ఈ విమానాశ్రయాన్ని గోవా అంతర్జాతీయ విమానాశ్రయం అని కూడా అంటారు. ఈ విమానాశ్రయం దబోలిమ్ గ్రామంలో ఉంది. ఈ విమానాశ్రయం సముద్ర తీరంలో ఉంది. దాని స్థానం కారణంగా ఇది భారతదేశంలోని అందమైన విమానాశ్రయాలలో ఒకటిగా పరిగణిస్తారు.

# 'ప్రార్థనా స్థలాల్లో సర్వే చేపట్టరాదు..' సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు



**న్యూఢిల్లీ:** దేశవ్యాప్తంగా ప్రార్థనా స్థలాల్లో ఎట్టి పరిస్థితుల్లో సర్వే చేయరాదని సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ప్రార్థనా స్థలాల చట్టంపై రెండు వారాల్లో అఫిడవిట్ దాఖలు చేయాలని కేంద్రాన్ని కోరింది. కింది కోర్టులు కూడా ప్రార్థనా స్థలాల్లో సర్వేకు ఎలాంటి ఆదేశాలు ఇవ్వరాదని సుప్రీంకోర్టు ఆదేశించింది.ప్రార్థనా స్థలాల చట్టంపై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. దేశం లోని అన్ని ప్రార్థనా స్థలాల్లో వెంటనే సర్వేలు నిలిపివేయాలని అత్యున్నత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. అంతేకాకుండా ఆలయాలు , మసీదుల్లో సర్వేపై ఎలాంటి కొత్త కేసులను విచారణకు స్వీకరించరాదని దేశం లోని అన్ని కోర్టుకు సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చింది. 1991 ప్రార్థనాస్థలాల చట్టంపై సుప్రీంకోర్టులో కీలకవాదనలు జరిగాయి. చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్, కేవీ విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం ఈ కేసుపై విచారణ జరిపింది. మతపరమైన అంశాల్లో ఆదేశాలు నిలిపివేయాలని కోర్టు ఆదేశించింది. ప్రార్థనా స్థలాలపై ఉన్న పెండింగ్ కేసుల విషయంలో కూడా సుప్రీంకోర్టు ఆదేశాలిచ్చింది. కోర్టులు ఎలాంటి నిర్ణయాలు తీసుకోవద్దని స్పష్టం చేసింది.

సుప్రీం ఇచ్చిన తాజా ఆదేశాలను హిందువుల తరపున వాదిస్తున్న అనేక మంది లాయర్లు వ్యతిరేకించారు. తమ వాదనలు వినకుండా ఆదేశాలు ఇవ్వొద్దు అని కోరారు. ప్రార్థనా స్థలాల అంశంపై నాలుగు వారాల్లో అఫిడవిట్ దాఖలు చేయాలని కేంద్రానికి సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఇలాంటి కేసుల్లో పార్టీలుగా ఉన్నవాళ్లకు మరో నాలుగు వారాల అదనపు సమయాన్ని సుప్రీంకోర్టు కేటాయించింది. అశ్విని ఉపాధ్యాయ దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారణ జరిపింది. ప్రార్థనా స్థలాల చట్టం లోని 2,3, 4 సెక్షన్లను తొలగించాలని అశ్విని ఉపాధ్యాయ పిటిషన్ వేశారు. ఉత్తరప్రదేశ్ లోని సంబాల్ జామా మసీదులో సర్వే వివాదం, మథుర శ్రీకృష్ణ జన్మభూమి వివాదం వేళ సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది.

# కదల్లేకపోతున్నా.. ఆరోగ్యం క్షీణిస్తోంది.. ఫించన్ ఇవ్వండి



**న్యూఢిల్లీ:** 'నేను పాండవని జానపద గాయని తిజాన్ బాయిని..' అంటూ దీనంగా రాసిన లేఖ దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. దేశంలోనే ప్రతిష్టాత్మక పద్మశ్రీ, పద్మభూషణ్, పద్మవిభూషణ్ అవార్డులు పొందిన అంతర్జాతీయ కళాకారిణి తిజాన్ బాయి, మహాభారత ఇతిహాసంలోని పాండవుల కథలను సాంప్రదాయక గాన శైలిలో పాడారు. పాండవని శక్తివంతమైన మనోహరమైన ప్రదర్శనలకు పేరుగాంచిన తీజన్ బాయి కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆమె ఆర్థిక పరిస్థితి క్షీణించింది. రోజు రోజుకీ ఆమె ఆరోగ్యం క్షీణిస్తోంది. అయితే ప్రభుత్వం నుంచి అందాల్సిన పింఛన్ గత 9 నెలలుగా రావడం లేదు. దీంతో ఆమె చికిత్సపై కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. ఈ మేరకు జానపద గాయని తీజన్ బాయి స్వయంగా ప్రభుత్వానికి లేఖ రాశారు.తీజాన్ బాయి గత కొన్నేళ్లుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారని తీజన్ బాయి కుటుంబ సభ్యులు తెలిపారు. గత రెండు రోజుల నుంచి ఆమెకు బీపీ కూడా పెరిగింది. అయితే చికిత్స చేయించేందుకు ఆర్థిక స్తోమత లేక కుటుంబసభ్యులు నానావస్థలు పడుతున్నారు. దీనికి తోడు గత మార్చి నుంచి రూ.5వేలు పింఛను అందలేదు. ఇన్ని నెలలుగా పింఛన్ రాకపోవడంతో సరైన వైద్యం చేయించలేకపోతున్నామని కుటుంబసభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలోనే తీజాన్ బాయి పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. అయితే రాయ్‌పూర్‌లోని సాంస్కృతిక శాఖకు లేఖ ఇంకా చేరలేదు. ఆమెకు చికిత్స అందించేందుకు ప్రత్యేక వైద్యుల బృందాన్ని నియమించామని, అయితే వారు కూడా సక్రమంగా రావడం లేదని, అప్పుడప్పుడు మాత్రమే వస్తున్నారని కుటుంబ సభ్యులు చెబుతున్నారు.

ఈ క్రమంలోనే మరోసారి కలెక్టర్‌కు ఇచ్చిన దరఖాస్తులో, "నేను పాండ్వానీ జానపద గాయని పద్మశ్రీ, పద్మభూషణ్, పద్మవిభూషణ్ శ్రీమతి తీజన్ బాయి, వయస్సు 78 సంవత్సరాలు, ఛత్తీస్‌గఢ్‌లోని గనియారి, జిల్లా దుర్గ్‌కు చెందిన వారు. గత రెండు సంవత్సరాలుగా పక్షవాతం కారణంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నాను. మధుమేహం, ఇతర వ్యాధుల కారణంగా నడవలేకపోతున్నాను. దినచర్యను బెడ్‌పై మాత్రమే చేయవలసి వస్తుంది. వృద్ధాప్యం, అనారోగ్య కారణాల వల్ల స్టేజ్ ప్రజెంటేషన్ ఇవ్వలేకపోతున్నాను. దీంతో తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాను. కుటుంబం, ఢిల్లీ సంగీత నాటక అకాడమీ కళాకారుల మద్దతుతో చికిత్స కష్టంగా జరుగుతోంది. ప్రస్తుతం, నా కొడుకు చనిపోవడంతో కుమార్తె భర్త అల్లుడు మీద ఆధారపడి ఉన్నాను. అతని పొదుపు కూడా చికిత్స కోసం ఖర్చు చేయాల్సి వస్తోంది. ఆర్థిక ఇబ్బందులు తలెత్తుతున్నాయి. మందులు కొనుక్కోలేక వైద్యం చేయించుకోలేకపోతున్నాను. కావున, దయచేసి నా జీవనం, చికిత్స కోసం కళాకారులకు ఇచ్చే పెన్షన్, నెలవారీ సహాయం మొత్తాన్ని ఆమోదించవలసిందిగా వినమ్రంగా అభ్యర్థిస్తున్నాను." అంటూ పాండ్వానీ జానపద గాయని తీజన్ బాయి లేఖలో పేర్కొన్నారు.డిసెంబర్ 10వ తేదీన తన నివాసానికి వచ్చిన రాయ్‌పూర్‌లోని సాంస్కృతిక శాఖ అసిస్టెంట్ గ్రేడ్-2 రాబర్ట్‌సన్ దాస్‌కు తీజన్ బాయి ఈ దరఖాస్తును అందించారు. తీజాన్‌బాయి తన పాండ్వానీ గానంతో ప్రపంచాన్ని మైమరిపిచారు. సొంత రాష్ట్రం ఛత్తీస్‌గఢ్ తోపాటు భారతదేశానికి కీర్తి తీసుకువచ్చారు. అయితే ప్రస్తుతం గత రెండేళ్లుగా పక్షవాతం రావడంతో మంచంపై నుంచి లేచి నడవలేకపోతున్నారు. కనీస మాట్లాడలేకపోతున్నారు. తన కోడలు వేణు చేతిరాతతో రాసిన దరఖాస్తుపై బొటన వేలి ముద్ర వేసి అధికారికి విజ్ఞప్తి చేశారు.

ఈ లేఖ తర్వాత, సాంస్కృతిక శాఖ ప్రతినిధులు కోడలు వేణు నుండి ఇప్పటివరకు తీజన్ చికిత్సకు అయిన ఖర్చుల గురించి సమాచారం తీసుకున్నారు. చికిత్సకు సంబంధించిన పత్రాలు, మందుల కొనుగోలుకు సంబంధించిన ఒరిజినల్ బిల్లులను కూడా అధికారులు అడిగారు. దీంతో పాటు ఆదాయ ధృవీకరణ పత్రం, అఫిడవిట్, ఇతర ముఖ్యమైన పత్రాలను కూడా సిద్ధంగా ఉంచుకోవాలని కోరారు.. ఇక ఈ ఘటనపై జిల్లా కలెక్టర్ రిచా ప్రకాష్ చౌదరి స్పందించారు. తీజాన్ బాయి ఆరోగ్యం క్రమంగా మెరుగుపడుతుందని, ఆమెకు గత 9 నెలలుగా పింఛను అందడం లేదని తెలిపారు. ఇప్పుడు అది కూడా అందుబాటులోకి రానుంది. వీరికి ప్రభుత్వం నుంచి రూ.50 వేలు ఆర్థిక సాయం అందజేస్తామన్నారు. ఆమె ఆరోగ్యంపై శ్రద్ధ వహించేందుకు హెల్త్ టీమ్‌ను ఏర్పాటు చేశామని తెలిపారు. రోజూ వెళ్లి ప్రత్యేక వైద్యునితో ఫిజియోథెరపీ చేయిస్తామన్నారు. తీజాన్ బాయికి పింఛను వస్తోందని, మధ్యలో ఆమె ఖాతాలో ఏదో సమస్య ఉందని, ఇది పరిష్కరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర తెలిపారు.

# ఇదో రియల్ నాగిని.. తన జంట పాముని చంపేసిన యువకుడిని వెంటాడి కాటేస్తున్న పాము..




**న్యూఢిల్లీ:** పాము పగ సైన్స్ కు నమ్మకానికి సంబంధించిన వాదనలు, ప్రతి వాదనలు జరుగుతూనే ఉన్నాయి. తాజాగా ఉత్తరప్రదేశ్‌లోని హర్దోయ్‌లో ఓ విచిత్రమైన సంఘటన వెలుగులోకి వచ్చింది. ఇక్కడ ఓ పాము ఓ యువకుడిని వేధిస్తోంది. ఒకే పాము తమ కుమారుడిని నాలుగుసార్లు కాటేసిందని యువకుడి కుటుంబీకులు పేర్కొన్నారు. ఈ పాము కాటు ఘటన ఆ ప్రాంతమంతా చర్చనీయాంశంగా మారింది.ఇదో రియల్ నాగిని.. తన జంట పాముని చంపేసిన యువకుడిని వెంటాడి కాటేస్తున్న పాము..పాములు పగబడతాయని..తమా ప్రతీకారం తీర్చుకునే వరకూ మనుషులను వెంటాడి వేధిస్తాయని కథలు విని ఉంటారు. సినిమాల్లో చూసి ఉంటారు. అయితే ఇలాంటి నిజమైన సంఘటన ఉత్తరప్రదేశ్‌లోని హర్దోయ్ నుంచి వెలుగులోకి వచ్చింది. ఆ గ్రామంలోని ఒక యువకుడు కర్రతో పొలంలోని జంట పాములపై దాడి చేశాడు. అయితే ఈ దాడిలో గాయ పడకుండా ఒక పాము పారిపోయింది. మరొక పాము చనిపోయింది. అప్పటి నుంచి పారిపోయిన పాము కర్రతో దాడి చేసిన యువకుడిని పదే పదే కాటేస్తూనే ఉంది. ఇప్పటి వరకు ఆ పాము యువకుడిని నాలుగు సార్లు కాటు వేసింది. దీంతో యువకుడు.. అతని కుటుంబసభ్యులు భయాందోళనకు గురవుతున్నారు.పాము భయంతో ఆ యువకుడు సొంత గ్రామం విడిచి బంధువుల ఊరికి వెళ్ళిపోయాడు. అయితే కొన్ని నెలలకు తిరిగి రాగానే పాము ఆ యువకుడిని మళ్లీ కాటు వేసింది. ఇది సవాజ్‌పూర్ కొత్వాలిలోని దేవ్‌పూర్ గ్రామానికి చెందినది. ఇక్కడ నివసించే ఆనంద్ లాల్ కుమారుడు చంద్రశేఖర్ (18) నాలుగు సార్లు పాము కాటుకు గురయ్యాడు. కొద్దిరోజుల క్రితం పొలంలో ఉన్న ఒక జంట పాములను కర్రతో కొట్టానని.. అప్పుడు ఒక పాము చనిపోయిందని.. మరొక పాము పొదల్లో దాక్కుందని చంద్రశేఖర్ చెప్పాడు.అయితే పాముని కొట్టిన విషయాన్నీ చంద్రశేఖర్ మరచిపోయాడు. అయితే పాము మాత్రం తమపై దాడి చేసిన చంద్ర శేఖర్ ని మరచిపోనట్లు ఉంది.. సమయం కోసం చూసింది. ఆగస్టు 29న పొలానికి వెళ్తుండగా దారిలో పాము కాటేసింది. వెంటనే వైద్య కళాశాలలో చికిత్స పొంది ఆరోగ్యవంతుడయ్యాడు. అక్టోబరు 15న చంద్ర శేఖర్ ఇంట్లో నిద్రిస్తుండగా పాము మళ్ళీ కాటు వేసింది. అప్పుడు మాత్రం చంద్ర శేఖర్ పరిస్థితి విషమం అయింది. దీంతో వైద్యులు లక్నోకు తరలించి చికిత్స అందించారు. కోలుకున్న తర్వాత చంద్ర శేఖర్ తన కుటుంబ సభ్యులకు తను పాముని కొట్టడం.. చనిపోవడం గురించి సమాచారం అందించాడు.కుటుంబ సభ్యులు అతనిని గ్రామం నుంచి బంధువుల వద్దకు పంపారు. అక్కడ అతను నెల రోజుల పాటు ఉండి తిరిగి వచ్చి పొలాలకు వెళుతుండగా.. నవంబర్ 21న మూడోసారి పాము కాటు వేసింది. ఈసారి కూడా సకాలంలో వైద్యం అందడంతో ప్రాణాలతో బయటపడ్డాడు. ఆ తర్వాత కుటుంబ సభ్యులు చంద్ర శేఖర్ కు కాపలాగా ఉండి.. దోమతెరలో పడుకోబెట్టడం మొదలుపెట్టారు, అయితే డిసెంబర్ 3న ఇంట్లో దోమతెరలో నిద్రిస్తున్న సమయంలో నాలుగోసారి పాము అతని వేలిపై కాటు వేసింది. వెంటనే హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. పదే పదే పాము దాడి చేయడంతో యువకుడితోపాటు అతని కుటుంబసభ్యుల్లో కలకలం రేగుతోంది.

# సాయి సందేశం 'సబ్‌కా మాలిక్ ఏక్'

**సబ్‌కా మాలిక్ ఏక్ అన్న సందేశంతో యావత్ మానవాళికి శాంతి సందేశాన్నిచ్చిన సాయి భగవాన్ మందిరం మహారాష్ట్రలోని అహ్మద్‌నగర్ జిల్లా షిర్డిలో ఉంది. ఫకీర్ అవతారంలో అనేక మహిమలు ప్రదర్శించిన సాయినాథుడు ఇప్పటికీ సమాధి నుంచే భక్తులకు అభయమిస్తాడని అసంఖ్యాక సాయి భక్తుల నమ్మకం. సాయి మందిరాన్ని దర్శించుకునేందుకు రోజు వేలాది భక్తులు షిర్డికి వస్తుంటారు.**



**శ్రద్ధ, సబూరి ..** శ్రద్ధ అంటే విశ్వాసం, భక్తి, సబూరి అంటే ఓర్పు, సాధన సందేశాలతో మానవాళికి అమూల్యమైన శాంతి సందేశాన్ని ఇచ్చారు. సాయినాథుడు ఎక్కడ జన్మించారు అన్న అంశంపై వేర్వేరు వాదనలు ఉన్నాయి. అహ్మద్‌నగర్ జిల్లాలోనే 19 శతాబ్దంలో జన్మించినట్టు కొందరు పర్భానీ జిల్లాలో జన్మించినట్టు మరికొందరు పేర్కొంటారు. అయితే ఈ వాదనలను పక్కనబెడితే హిందూ, ముస్లింల మధ్య సఖ్యతకు కృషి చేసిన మహనీయుల్లో ఆయన అగ్రగణ్యుడు.

షిర్డిలోని పాత మసీదు మందిరాన్నే తన నివాసంగా చేసుకొని మత సామరస్యత కోసం శ్రమించారు. ఇప్పుడు ఆ మందిరాన్ని ద్వారకామాయిగా పిలుస్తున్నారు. సమాధి మందిరం పక్కన ఉన్న గురుస్థానంలో ఆయన కూర్చొని ఉండేవారు. తొలిసారిగా 1854లో బాలసాయిని వీక్షించిన గ్రామస్థులు ఆశ్చర్యపోయారు. ఎప్పుడూ ధ్యానంలో ఉండే సాయిని అనేక ప్రశ్నలు అడిగేవారు. అనంతరం ఆయన కొంతకాలం కనిపించలేదు.

**ఆవో సాయి..** షిర్డి గ్రామంలోని ఖండోబా మందిరంలో మహల్సాపతి పూజరిగా ఉండేవారు. ఒకసారి సాయి ఆ గ్రామంలోకి తిరిగి ప్రవేశించారు. ఆయనను చూసిన మహల్సాపతి ఆవో సాయి అని ఆహ్వానించారు. దీంతో ఆయన నామం సాయిగా స్థిరపడింది. భగవుంతునికి ఎలాంటి పేర్లు ఉండవు. భక్తులు ఏ పేరుతో పిలిస్తే పలుకుతారు అదే రీతిలో సాయిబాబాగా ప్రఖ్యాతిచెందారు. సాయి మహిమలను వీక్షించిన అనేక మంది ఆయన శిష్యులుగా మారారు. మహల్సాపతి, శ్యామ, హరి సీతారాం, దామోదర్... తదితరులు ఆయన శిష్యగణంలో ఉండేవారు. స్వామివారి మహిమలు దేశమంతటా వ్యాపించడంతో అనేకమంది భక్తులు షిర్డికి రావడం ప్రారంభించారు. 1918లో ఆయన సమాధి చెందారు. అయితే సమాధి నుంచే భక్తులను అభయమిస్తుంటాను అన్న ఆయన దివ్య వ్యాఖ్యల ఫలితంగా షిర్డిక్షేత్రం భక్తజన క్షేత్రంగా మారిపోయింది.

**సమాధిమందిర నిర్మాణం:** బాబా భక్తులలో నాగ్‌పూర్‌కు చెందిన గోపాల్‌రావు బూటి ఒకరు. ఆయన కలలో స్వామి కనిపించి తనకు సమాధి మందిరాన్ని నిర్మించమని కోరారు. దీంతో బూటి ఆయనకు మందిరాన్ని నిర్మించారు. అదే మనం నేడు చూస్తున్న సమాధి మందిరం. షిర్డి ప్రవేశమే అన్ని పాపాలకు పరిహారం అన్న బాబా సూక్తికి అనుగుణంగా రోజు వేల మంది భక్తులు సాయి సన్నిధానానికి వస్తుంటారు. మందిర ప్రవేశంతోనే స్వామి దివ్యమంగళ స్వరూపాన్ని వీక్షిస్తూ దివ్యానుభూతి చెందుతారు. ద్వారకామాయితో పాటు చావడి, గురుస్థానం, నందదీప్, లెండి గార్డెన్స్... తదితర ప్రాంతాలను మనం చూడవచ్చు. ఈ ప్రదేశాల్లో సాయి నడియాడిన అంశం మనకు గుర్తుకు వస్తే మనస్సులో ఆధ్యాత్మిక భావన అలముకుంటుంది. సాయి సంస్థాన్ వారు బాబా వస్తువులతో ప్రత్యేకంగా ఒక ప్రదర్శనశాలను ఏర్పాటు చేశారు. వీటిని కూడా వీక్షించవచ్చు.

**వసతి సౌకర్యం ...**

సంస్థాన్ వారు అనేక వసతి సముదాయాలను నిర్వహిస్తున్నారు. వీటిని ఆన్‌లైన్ ద్వారా ముందుగానే రిజర్వ్ చేసుకోవచ్చు,

ప్రైవేటు వసతి గృహాలు ఎక్కువగా ఉన్నాయి. భక్తులు వారి ఆర్థిక స్థోమతకు తగినట్టుగా గదులను తీసుకోవచ్చు.

**ఎలా చేరుకోవచ్చు ..**

దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి షిర్డికి రైలు, బస్సు సౌకర్యముంది.

హైదరాబాద్ నుంచి అజంతా ఎక్స్‌ప్రెస్, సాయినగర్ ఎక్స్‌ప్రెస్‌లు ఉన్నాయి. అజంతా ఎక్స్‌ప్రెస్‌లో వెళ్లేవారు నాగర్‌సోల్ స్టేషన్‌లో దిగాలి. అక్కడ నుంచి షిర్డికి అనేక వాహనాలు ఉంటాయి. సాయినగర్ ఎక్స్‌ప్రెస్‌లో వెళితే నేరుగా షిర్డి చేరుకోవచ్చు.

షిర్డి సమీపంలో విమానాశ్రయాన్ని నిర్మించారు. ఇప్పటికే పలు విమాన కంపెనీలు సర్వీసులను అందిస్తున్నాయి.

ఔరంగాబాద్ విమానాశ్రయంలో దిగి వాహనాల ద్వారా షిర్డి చేరుకోవచ్చు.


# శ్రీ అరవిందుల తత్త్వ దర్శనం!



సాధన త్రికరణ శుద్ధిగా వుంటే యోగమార్గంలో ఫలితం నూరు శాతం లభిస్తుంది. 1926లో ఇవాల్టి (24 నవంబర్) రోజున రాత్రి 8 గంటల వేళ శ్రీకృష్ణుడు నేరుగా నడిచి వచ్చి శ్రీ అరవిందుని హృదయంలోకి ప్రవేశించాడు. ఆయన తుదిశ్వాస విడిచేవరకు పరమాత్మ అక్కడే నివాసమున్నాడు. ప్రతి సంవత్సరం '24 నవంబరు'ను శ్రీ అరవిందాశ్రమం వారు 'సిద్ధిదినం'గా పాటిస్తారు. నిజానికి ఈ రోజును 'శ్రీకృష్ణారవింద సంయోగ దినం'గా భావించాలి. శ్రీ అరవిందులకు 1908 ప్రాంతంలో విష్ణు భాస్కర లేలే అనే యోగి పుంగవునితో పరిచయమైంది. లేలే మహాశయుడు తనకు హఠయోగం నేర్పాడు. ధ్యానమార్గాన్ని చూపాడు. 'ధ్యానం వేళ ఆలోచనలేవీ పెట్టుకోవద్దు. నీ మెదడును నువు బయటి పదార్థం వలె చూస్తూ ఉండు. మెదడులోకి ఆలోచనలు ఒకటొకటిగా వస్తుంటవి. అవి నీ అంతర్నేత్రానికి కనపడుతూ వుంటాయి. వచ్చిన ఆలోచనలను వచ్చినట్టుగా బయటకు పారద్రోలు. తదుపరి నీ మేధ నిశ్చలమవుతుంది' అన్నది ఆ గురువు ఉద్బోధ. శ్రీ అరవిందులు అక్షరాలా దీనిని అమలు జరిపారు. ధ్యానం మొదలుపెట్టిన మూడోరోజే తథాగతుడు ప్రవచించిన నిర్వాణస్థాయికి శ్రీ అరవిందులు చేరుకొన్నారు. అలీపూర్ కుట్రకేసులో విచారణ ఖైదీగా ఆయన కారాగారవాసం అనుభవించారు. అక్కడ వారికేమీ పనిలేదు. విష్ణు భాస్కర లేలే ఉపదేశించిన మార్గంలో పూర్తిస్థాయిలో సాధన చేశారు. గీతాధ్యయనమూ చేశారు. కారాగారంలో ఆయనకు 'శ్రీకృష్ణ దర్శనం' లభించింది. ఆయనకు తోటి ఖైదీలు, పోలీసులు, జైలరు, తనకు అనుకూలంగా-ప్రతికూలంగా కేసును వాదిస్తున్న ప్రతి ఒక్కరూ శ్రీకృష్ణునివలెనే కనపడసాగారు. తన పక్షాన తాను ఒక్క వాక్యమైనా మాట్లాడలేదు. న్యాయమూర్తి శ్రీ అరవిందుని నిరపరాధిగా విడుదల చేశారు. ఈ అనుభవంతో ఆయన జీవితలక్ష్యమే మారిపోయింది. అరవిందుని కార్యరంగం స్వాతంత్ర్య పోరాటం నుండి ఆధ్యాత్మిక రంగానికి మారింది. 'మన్ను తిన్నాడని' బాలకృష్ణునిపై అభియోగం. 'తినలే'దన్నాడు కన్నయ్య. 'నోరు తెరువు చూస్తా' అన్నది యశోద. ఆ చిన్నినోట్లో పద్నాలుగు భువనాలు ఆమెకు దర్శనమిచ్చాయి. శ్రీ అరవిందులు తన ధ్యానసాధనలో వీటినే దర్శించారు. అక్కడి వాతావరణ పరిస్థితులు, జీవుల స్థితిగతులను అన్నిటినీ ఆయన ఆంగ్లభాషలో రచించిన 'సావిత్రి' మహాకావ్యంలో మనం చదువవచ్చు. 'మహాభారతం'లోని 'సావిత్రి-సత్యవంతుల' కథ అంతా ఆయనకు దృశ్యకావ్యంలా దర్శనమిచ్చింది. సృష్టి, స్థితి, లయలకు చెందిన సరంజామా మొత్తం వారికి ఆ కథలో గోచరించింది.ంఈ భూమిపై నివసించే జీవజాలమంతటికీ ఉత్కృష్ట ప్రాణి మానవుడేనని మనందరి విశ్వాసం. శ్రీ అరవిందుల దృష్టిలో మనం అధమశ్రేణి మానవులం. ఉత్కృష్ట మానవుడింకా ఉద్భవింపవలసే వున్నది. మన దేహంలోని జీవాత్మ.. పరమాత్మ స్వరూపమే అని మనలో కొందరం భావిస్తున్నాం. ఉత్కృష్ట మానవుడు ఈ భావనను నిరంతరమూ అనుభవిస్తుంటాడు. ఈ అనుభవానికి సంబంధించిన అనుభూతికి మినహాయింపులు ఉండవు. భూలోకంలోని మానవులందరూ స్వర్లోక జీవులకువలె తాము పరమాత్మ అంశ అన్న నిరంతర స్పృహతో జీవిస్తుంటారన్నమాట. 'అతిమానస అవతరణం' ద్వారా ఈ ప్రక్రియ సాధ్యమవుతుందని శ్రీ అరవిందులు చెప్పి వున్నారు. దానికోసం వారు తమ తపస్సు మొత్తాన్ని ధారపోశారు. మనం చేసే ప్రతి పనినీ భగవంతుడు మన ఎదురుగా నిల్చొని చూస్తున్నాడన్న భావనతో చేస్తే చాలు, 'అతి మానస అవతరణం' సాకారమై భువి దివిగా మారిపోతుంది.

# వేదమంత్రాల శక్తికి మూలం?

మంత్రాలకు చింతకాయలు రాలుతాయా? అని ప్రశ్నించే వారు వేదమంత్రాల మహాబలానికి మూలం తెలుసుకోవాలి. వేదాల జ్ఞానసంపదనుబట్టే దాని గొప్పతనం అర్థమవుతుంది. సృష్టితోపాటు ఉద్భవించినట్టుగా భావిస్తున్న వేదవిజ్ఞాన సారాన్ని ఆనాటి మహర్షులే కనుక గ్రహించి మానవజాతికి అందించక పోయుంటే ఇవాళ భూమిపై ఈ కాస్తా ధర్మమైనా నిలిచేది కాదని ఆధ్యాత్మిక వేత్తలు అంటారు. అప్పుడు మానవుల జీవితాలు తెరచాపల్లేని నావల్లా అగమ్యగోచరం, నిరర్థకమేకాక నిస్సారమయ్యేవనీ వారంటారు. వేదవాఙ్మయం ఎప్పుడు, ఎలా పుట్టిందనడానికి ఇప్పటికే కొన్ని భావనలు ప్రచారంలోకి వచ్చాయి. ఎవరికి వారు ఏదో ఒక ఆధారాన్నిబట్టి నిర్ధారిస్తున్నారు. శాస్త్రీయ మూలాధారమే అత్యంత ప్రామాణికమవుతుంది. న్యూఢిల్లీకి చెందిన రిటైర్డ్ సీనియర్ ప్రొఫెసర్ ఏవీ మొహరిర్ వెలిబుచ్చిన ఇటీవలి ప్రతిపాదన ఈ కోణంలో ఆలోచింప చేసేదిగా ఉంది. ప్రపంచంలోనే అతిప్రాచీనమైన ఆధ్యాత్మిక తత్వంగా అద్వైత సిద్ధాంతాన్ని పేర్కొంటూనే, వేదమంత్రాలు సృష్టి ఆరంభంలో విశ్వశక్తి ప్రేరణతోనే అత్యంత ప్రాకృతికంగా ఆవిర్భవించినట్లు ఆయన తెలిపారు. వేదాలు అపౌరుషేయాలని (ఎవరూ రాయనివి) భారతీయ తత్వవేత్తలు ఏనాడో తేల్చారు. మన పౌరాణికాల ప్రకారం ప్రళయాలు-ప్రణవాలు (సృష్టి ఆరంభం) ఒక మహాకాలచక్రంలో భాగం. గత ప్రళయం తర్వాత కృతయుగంతో మొదలై త్రేతా, ద్వాపర, కలి యుగాల పిమ్మట మళ్లీ ప్రళయం సంభవిస్తుంది. ఈ కృతయుగ కాలం మొదట్లోనే శ్రీమహావిష్ణువు మత్స్యావతారం దాల్చి, వేదాలను ఎత్తుకెళ్లిన సోమకాసురుడు అనే రాక్షసుని వధించి వాటిని రక్షించాడు. కాబట్టి, అవి తొలియుగం నాటికే వున్నట్టుగా భావించాలి. హైందవ విశ్వాసం మేరకు కృత(సత్య) యుగంతో సృష్టి ప్రారంభమై ఇప్పటికీ అనేక లక్షల సంవత్సరాలు అయింది. వేదాల సృష్టికర్త బ్రహ్మదేవుడే అన్న పౌరాణిక కథా వాడుకలో ఉంది.



వేదనాగరికత క్రీ.పూ.1200 సంవత్సరం నాటిదని కొందరు, కాదు క్రీ.పూ.4000 సంవత్సరాల కిందటిదని మరి కొందరు భావిస్తున్నారు. వేదకాలం విషయంలో భిన్నాభిప్రాయాలున్నప్పటికీ అత్యధిక హైందవులు ఇవి అనాదిగా ఉన్నవేనని విశ్వసిస్తున్నారు. ప్రత్యేకించి ఎవరూ రాసినవి కాకపోయినా, లభ్యమవుతున్న సాహిత్య, చారిత్రకాది ఆధారాల మేరకు సంస్కృత భాషలోనే వేదవాఙ్మయమంతా గ్రంథస్తం అయిందన్నది స్పష్టం. అసలు, ఈ దేవభాష (సంస్కృతం)లోకి వేదాలు ఎలా రూపాంతరం చెందాయి? ఎవరూ రాయకపోతే వీటికి అక్షరరూపు ఎలా సిద్ధించింది? అన్న ప్రశ్నలకు రిటైర్డ్ ప్రొఫెసర్ ఏవీ మొహరిర్ విపులమైన అభిప్రాయాన్నే వ్యక్తంచేశారు. కిందటేడాది (2018) అక్టోబర్ 1-7 మధ్య వెలువడిన యూనివర్సిటీ ఆయన పరిశోధనాత్మక వ్యాసం (సైన్స్, స్పిరిచువాలిటీ అండ్ గాడ్: యాన్ అటెంప్టెడ్ సింథసెస్) ఈ విషయాన్ని సమగ్రంగా చర్చించింది. న్యూఢిల్లీలోని ఐఏఆర్ఐ (ఇండియన్ అగ్రికల్చరల్ రీసర్చి ఇన్‌స్టిట్యూట్)కు చెందిన డివిజన్ ఆఫ్ అగ్రికల్చరల్ ఫిజిక్స్‌కు అధిపతిగా, డీన్‌గా పనిచేసి ఆయన రిటైరయ్యారు. వేదాలు అనాదిగా ఉన్నవన్న సనాతన వాదుల అభిప్రాయాన్ని ఏకీభవించే రీతిలోనే ఆయన అభిప్రాయం ఉండడం గమనార్హం.

# రాశిఫలాలు



**మేషం**

సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారు. నూతన వస్తు, ఆభరణాలను పొందుతారు. కుటుంబ సౌఖ్యం లభిస్తుంది. రుణబాధలు తొలగిపోతాయి. ధైరసాహసాలతో ముందుకు వెళ్తారు. ప్రయత్నకార్యాలన్నీ వెంటనే ఫలిస్తాయి. ఆకస్మిక ధనలాభం ఏర్పడుతుంది. నూతన కార్యాలకు ఆటంకాలున్నా సత్ఫలితాలు పొందుతారు. స్థానచలన సూచనలు ఉన్నాయి. సన్నిహితులతో విరోధం ఏర్పడకుండా మెలగడం మంచిది.

**వృషభం**

కోరుకునేది ఒకటైతే జరిగేది మరొకటవుతుంది. వేళప్రకారం భుజించడానికి ప్రాధాన్యమిస్తారు. చంచలం వల్ల కొన్ని ఇబ్బందులు ఎదురవుతాయి. మనోనిగ్రహానికి ప్రయత్నించాలి. అనారోగ్య బాధలు స్వల్పంగా ఉన్నాయి. సన్నిహితులతో విరోధం ఏర్పడకుండా మెలగడం మంచిది. స్వల్ప అనారోగ్యబాధలు ఉంటాయి. వృధాప్రయాణాలు చేస్తారు. ప్రతివిషయంలో వ్యయ, ప్రయాసలు తప్పవు.

**మిథునం**

పట్టుదలతో కొన్నికార్యాలు పూర్తిచేసుకోగలుగుతారు. వృత్తిరీత్యా గౌరవ, మర్యాదలు పొందుతారు. కుటుంబ పరిస్థితులు సంతృప్తికరంగా ఉంటాయి. మనోల్లాసాన్ని పొందుతారు. శుభవార్తలు వింటారు. శుభకార్యప్రయత్నాలు సులభంగా నెరవేర్చుకుంటారు. ఒక ముఖ్యమైన కార్యక్రమం పూర్తవుతుంది. స్వల్ప అనారోగ్య బాధలు ఉంటాయి.

**కర్కాటకం**

ప్రతి విషయంలో అభివృద్ధి ఉంటుంది. శుభకార్య ప్రయత్నాలు సులభంగా నెరవేర్చుకుంటారు. ఆకస్మిక ధనలాభం ఉంటుంది. కుటుంబంలో ఆనందోత్సాహాలు లభిస్తాయి. బంధు, మిత్రులతో కలుస్తారు. సమాజంలో గౌరవం లభిస్తుంది. సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారు.

**సింహం**

తలచిన కార్యాలకు ఆటంకాలు ఎదురవుతాయి. స్థిరాస్తులకు సంబంధించిన సమస్యల్లో జాగ్రత్తగా ఉండటం మంచిది. మోసపోయే అవకాశాలు ఉంటాయి. ఆర్థికపరిస్థితి ఆందోళనకరంగా మారుతుంది. నూతనకార్యాలు ప్రారంభించకూడదు. ప్రయాణాలు ఎక్కువగా చేస్తారు. కోరుకునేది ఒకటైతే జరిగేది మరొకటవుతుంది. చంచలం వల్ల కొన్ని ఇబ్బందులు ఎదురవుతాయి.

**కన్య**

తరచూ ప్రయాణాలు చేయాల్సి వస్తుంది. అకాల భోజనం వల్ల ఆరోగ్యం చెడిపోతుంది. చిన్న విషయాల్లో మానసిక ఆందోళన చెందుతారు. వృత్తిరీత్యా జాగ్రత్తగా ఉండటం మంచిది. సహనం అన్నివిధాలా శ్రేయస్కరం. ఆవేశంవల్ల కొన్ని పనులు చెడిపోతాయి. ఊహించనికార్యాల్లో పాల్గొనే అవకాశం ఉంటుంది. ఆత్మీయులను కలవడంలో విఫలమవుతారు.

**తుల**

ప్రయత్నకార్యాలకు ఆటంకాలు ఎదురవుతాయి. బంధు మిత్రులతో విరోధం ఏర్పడే అవకాశాలుంటాయి. స్త్రీల మూలకంగా శత్రుబాధలను అనుభవిస్తారు. ఏదో ఒక విషయం మనస్తాపానికి గురిచేస్తుంది. పగ సాధించే ప్రయత్నాన్ని వదిలివేయడం మంచిది.

**వృశ్చికం**

గృహంలో జరిగే మార్పులవల్ల ఆందోళన చెందుతారు. బంధు, మిత్రులతో జాగ్రత్తగా ఉండటం మంచిది. చేసే పనులలో ఇబ్బందులు ఉంటాయి. కొత్త పనులను ప్రారంభించడం మంచిదికాదు. ప్రయాణాల్లో జాగ్రత్త అవసరం. ఆకస్మిక భయాందోళనలు దూరమవుతాయి. రుణప్రయత్నాలు ఆలస్యంగా ఫలిస్తాయి. కుటుంబంలో మనశ్శాంతి లోపిస్తుంది.

**ధనుస్సు**

ఇంతవరకు అనుభవించిన కష్టాలన్నీ క్రమేణ తొలగిపోతాయి. నూతన కార్యాలకు శ్రీకారం చుడతారు. కుటుంబ సౌఖ్యం సంపూర్ణంగా ఉంటుంది. బంధు, మిత్రులతో కలిసి సరదాగా కాలక్షేపం చేస్తారు. ఆకస్మిక ధనలాభం ఉంటుంది. గొప్ప వ్యక్తిని కలుస్తారు. వృత్తి, ఉద్యోగరంగాల్లో కోరుకున్న అభివృద్ధి ఉంటుంది. ముఖ్యమైన కార్యాలు పూర్తవుతాయి.

**మకరం**

కుటుంబంలో చిన్నచిన్న గొడవలు వచ్చే అవకాశం ఉంది. పరిస్థితిని మీ అదుపులో ఉంచుకోండి. ప్రయాణాల్లో అప్రమత్తత అవసరం. ఆర్థిక ఇబ్బందులను అధిగమించడానికి రుణప్రయత్నాలు చేస్తారు. బంధు, మిత్రుల సహాయ సహకారాలు ఆలస్యంగా లభిస్తాయి. నూతనకార్యాలు ఆలస్యంగా ప్రారంభిస్తారు. అల్పభోజనం వల్ల అనారోగ్యాన్ని పొందుతారు.

**కుంభం**

బంధు, మిత్రులతో విరోధం ఏర్పడకుండా జాగ్రత్త పడటం మంచిది. ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటారు. స్వల్ప అనారోగ్య బాధలుంటాయి. వృత్తి, ఉద్యోగరంగంలో అభివృద్ధి ఉంటుంది. మానసిక ఆందోళనతో కాలం గడుస్తుంది. ప్రయత్నలోపం లేకున్నా పనులు పూర్తిచేసుకోలేకపోతారు. నూతన వ్యక్తుల జోలికి వెళ్లకూడదు. మనోల్లాసాన్ని పొందుతారు.

**మీనం**

అనవసరమైన భయాందోళనలు తొలగిపోతాయి. ప్రయాణాలు జాగ్రత్తగా చేయడం మంచిది. వృత్తి ఉద్యోగరంగాల్లో స్థానచలన సూచనలు ఉన్నాయి. ఆర్థిక పరిస్థితిలో మార్పులు ఉంటాయి. రుణప్రయత్నాలు చేస్తారు. ఆత్మీయుల సహకారం ఆలస్యంగా లభిస్తుంది. అంతటా అనుకూల వాతావరణం ఏర్పడుతుంది. ఇతరులకు ఉపకారం చేయడానికి వెనుకాడరు.

## ఎడిటోరియల్

# యుద్ధానికి కాలు దువ్వడం దేనికి?

రష్యాపై యూరప్ దేశాలు యుద్ధానికి తలపడే ధోరణిని ప్రదర్శిస్తున్నాయి. ఇది పెట్టుబడిదారీ ప్రపంచంలో ప్రస్తుతం ఒక చిక్కు సమస్యగా కనిపిస్తోంది. రష్యా యూరప్‌ను ఆక్రమించుకునే దురుద్దేశ్యంతో వ్యవహరిస్తోందంటూ యూరప్ దేశాలు పదే పదే చేస్తున్న ప్రచారం బొత్తిగా అర్థం లేనిది. గతంలో అమెరికా గోర్బచేవ్‌కు ఇచ్చిన హామీ ప్రకారం నాటో తూర్పు దిశగా (రష్యా వైపుగా) విస్తరించేందుకు పూనుకోకూడదు. కాని, ఆ హామీని ఉల్లంఘించి రష్యాను రెచ్చగొట్టింది నాటో సభ్య దేశాలే. ప్రత్యేకించి అమెరికా, బ్రిటన్ పూనుకుని రష్యా, ఉక్రెయిన్‌ల మధ్య మిన్స్క్‌లో కుదిరిన శాంతి ఒప్పందాన్ని భగం చేశాయి. ఆ ఒప్పందం గనుక అమలులోకి వచ్చి వుంటే అసలు యుద్ధమే జరిగేది కాదు. రష్యాను ఎలాగైనా లొంగదీసుకుని అక్కడ ఉన్న సహజ వనరుల మీద తన పెత్తనాన్ని చెలాయించాలన్నదే నాటో దేశాల లక్ష్యం. బోరిస్ ఎల్సిన్ రష్యా అధ్యక్షుడిగా ఉన్న స్వల్ప కాలంలో పశ్చిమ దేశాల సామ్రాజ్యవాదులు రష్యాను తమ పెత్తనం కిందకు తెచ్చుకోవచ్చునన్న కలలు కన్నారు. కాని ఆ కల ఎక్కువ కాలం నిలవలేదు. కాని వాళ్ళ ఆశలు మాత్రం అలానే ఉన్నాయి. అందుకే ప్రచ్ఛన్న యుద్ధం కాలంలో సోవియట్ యూనియన్ యూరప్‌ను ఆక్రమించు కుంటుందంటూ సాగించిన తప్పుడు ప్రచారాన్నే మళ్ళీ ఇప్పుడు తలకెత్తుకున్నారు. అర్థం పర్థం లేని ఈ ఎత్తుగడ పైకి చూస్తే చిన్నపిల్లలాటలా కూడా అనిపిస్తోంది.అయితే ఇక్కడో ప్రశ్న తలెత్తుతుంది. ఒకపక్క అమెరికా ఎలాగైనా ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు పలకాలన్న పట్టుదలతో ఉంది. అమెరికా తీసుకున్న ఈ నిర్ణయంలోనే అంతర్లీనంగా రష్యా ఎటువంటి దురాక్రమణకూ పాల్పడలేదని అంగీకరించినట్టైంది. అయినప్పటికీ, యూరప్ ఇంకా 'రష్యా దురాక్రమణ' ప్రచారాన్ని ఎందుకు కొనసాగిస్తోంది? ఈ ప్రశ్న ముఖ్యంగా జర్మనీ విషయంలో బాగా వర్తిస్తుంది. రష్యాపై ఆంక్షలు విధించిన కారణంగా గణనీయంగా నష్టపోయిన దేశం జర్మనీయే. అంతవరకూ చౌకగా లభిస్తున్న రష్యన్ ముడిచమురు బదులు ఖరీదైన అమెరికన్ ముడిచమురును కొనవలసి వచ్చింది. దాని ఫలితంగా జర్మనీలో ఉత్పత్తి ఖర్చు బాగా పెరిగిపోయింది. దాంతో పరిశ్రమలు తమ ఉత్పత్తి కేంద్రాలను వేరే దేశాలకు తరలించడం ప్రారంభించారు. ఆ విధంగా జర్మనీలో పరిశ్రమలు మూతబడడంతో బాటు, అక్కడి ప్రజల జీవన వ్యయం కూడా బాగా పెరిగిపోయింది. ఉక్రెయిన్ యుద్ధం గనుక ముగిసిపోతే దాని వలన జర్మనీకి తక్కిన దేశాల కన్నా ఎక్కువగా ఊరట లభిస్తుంది. దాని ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుంది. అయినప్పటికీ జర్మనీ ఇంకా రష్యా మీద యుద్ధానికి కాలు దువ్వడం దేనికి?ఈ పరిణామాలను బట్టి సామ్రాజ్యవాద దేశాల నడుమ వైరుధ్యం, పోటీ మళ్ళీ తీవ్రం అవుతున్నట్టు నిర్ధారణకు రాకూడదు. ఆ యా బడా పెట్టుబడిదారీ ఆధిపత్య వర్గాల మధ్య శత్రుత్వం నెలకొని వుంటే అది సామ్రాజ్యవాద దేశాల నడుమ వైరుధ్యం పెరగడానికి దారి తీస్తుంది. కాని ఇక్కడ అటువంటి శత్రుత్వం లేదు. రష్యా ఎడల అనుసరించవలసిన వైఖరి విషయంలో వేరు వేరు దృక్పథాలు ఉన్నాయి. అంతే. లెనిన్ వివరించినట్టు, బడా పెట్టుబడిదారీ కూటములు వివిధ భౌగోళిక ప్రాంతాలపై ఆధిపత్యం కలిగివుండిన కాలంలో వాటి మధ్య శత్రుత్వం తలెత్తే అవకాశం ఉంటుంది. కాని ఇప్పుడు ప్రపంచం మొత్తాన్ని చుట్టుముట్టిన అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి ఆధిపత్యం కొనసాగుతోంది. అందుచేత సామ్రాజ్యవాద దేశాల నడుమ వైరుధ్యం చడీ చప్పుడూ లేకుండా ఉంటుంది. పైగా ఇప్పుడు జర్మనీ గాని, తక్కిన యూరోపియన్ దేశాలు గాని రష్యాతో శాంతి సంధి కుదుర్చుకోవడం తప్ప ఘర్షణను కొనసాగించడం వలన ఎటువంటి ప్రయోజనాలూ పొందలేవు. పైగా, ఎంతకాలంపాటు ప్రస్తుత యుద్ధం కొనసాగినా, దాని ద్వారా రష్యాను ఓడించడం ఏ విధంగానూ సాధ్యం కాదు.అయితే ఇక్కడ ఒక వాదనను చేయవచ్చు. అమెరికా రక్షణ ఛత్రం నీడలో ఇంతవరకూ ఉక్రెయిన్ యుద్ధం కొనసాగింది. ఇప్పుడు అమెరికా పక్కకు తప్పుకుంటానని అంటోంది. అట్టి పరిస్థితిలో ఆ యుద్ధాన్ని కొనసాగించడానికి యూరప్ దేశాలు తమ సైనిక వ్యయాన్ని పెంచడం అవసరమే కదా. అలా చేయకపోతే, రేపొద్దున ఎటువంటి సంధి కుదిరినా, అందులో యూరప్ దేశాల ప్రయోజనాలను కాపాడుకోవడం సాధ్యం కాదు. అలా రక్షణ వ్యయం పెంచాలంటే సంక్షేమ చర్యల మీద చేసే ఖర్చు తగ్గించి ఆ మేరకు రక్షణ వ్యయాన్ని పెంచాలి. అప్పుడు ప్రజల్లో వ్యతిరేకత వస్తుంది. ఆ ప్రజలకు సర్దిచెప్పి తమ చర్యను సమర్ధించుకోడానికి 'రష్యా దురాక్రమణ' ప్రచారాన్ని ముందుకు తెస్తున్నారు.అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి భారీ ద్రవ్య లోటును ఆమోదించదు. అటువంటి లోటు వలన ఆర్థిక కార్యకలాపాలు మందగిస్తాయని, పెట్టుబడిదారీ స్వేచ్ఛకు భారీ ద్రవ్య లోటు ఆటంకం అని అది భావిస్తుంది. అయితే ఒక పొరుగు దేశం నుండి ప్రమాదం ముంచుకొస్తోందన్నప్పుడు ఇటువంటి అభ్యంతరానికి అంతగా బలం ఉండదు. పైగా యుద్ధ ప్రయత్నాలు కూడా ఆర్థిక కార్యకలాపాలను, ఉపాధిని పెంచుతాయి. అందుచేత ద్రవ్యలోటు పెంచడానికి అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడికి గల అభ్యంతరాన్ని పక్కకు పెట్టవచ్చు. తాజాగా జర్మనీ తన రాజ్యాంగాన్ని సవరించి ప్రభుత్వ రుణ పరిమితిని పెంచుకోడానికి చట్టం చేసింది. యుద్ధ ప్రమాదం రష్యా నుండి పొంచి వుందని ప్రచారం చేయడం ద్వారా సంక్షేమ చర్యలకు కోతలు పడినందువలన ప్రజల్లో తలెత్తే వ్యతిరేకతను కూడా చల్లార్చవచ్చు.అయితే ఈ వాదన కొంతవరకూ సమంజసంగానే ఉన్నా, ప్రస్తుత పరిస్థితిని పూర్తిగా వివరించడానికి ఇది సరిపోదు. రష్యాతో యుద్ధానికి కాలు దువ్వే ధోరణి యూరోపియన్ దేశాలలో ట్రంప్ అధికారంలోకి రావడానికి మునుపే తలెత్తింది.

# గ్రీన్ హౌస్ దిశగా 'సాగు'దాం!



మన దేశ జనాభా శరవేగంగా పెరుగుతోంది. దీనికి అనుగుణంగా ఆహారోత్పత్తి పెరగవలసిన అవసరం ఉంది. అయితే దేశంలో 90% మంది సాంప్రదాయ వ్యవసాయం చేస్తున్నారు. ఈ సంప్రదాయ వ్యవసాయంలో అనిశ్చిత వర్షాలు, కరువులు, వరదలు, ఇతర వాతావరణ వైపరీత్యాలు వలన పంటలను నాశనం అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఉష్ణోగ్రతలు పెరగడం వలన పంటల దిగుబడి తగ్గిపోతుంది. వ్యవసాయానికి అవసరమైన నీరు తగ్గిపోవడం వలన పంటలు ఎండిపోతున్నాయి. భూగర్భ జలాలు తగ్గిపోవడం వలన లోతుగా బోర్లు వేస్తున్నారు. రసాయన ఎరువులు, పురుగు మందులను అధికంగా ఉపయోగించడం వలన నేల సారం తగ్గిపోతుంది. పర్యావరణం కలుషితం అవుతున్నది.

ేల కోత వలన, పంటలను తెగుళ్ళు, వ్యాధులు ఆశించడం వలన పంటల దిగుబడి తగ్గిపోతున్నది. కార్మికుల వేతనాలు పెరగడం వలన ఉత్పత్తి ఖర్చులు పెరుగుతున్నాయి. ఆధునిక వ్యవసాయ పద్ధతుల గురించి రైతులకు తగినంత అవగాహన ఉండదు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం వలన దిగుబడి పెరుగుతుందని రైతులకు తెలియదు. ఈ సవాళ్లను అధిగమించడానికి, రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అనుసరించాలి. ఇందులో గ్రీన్ హౌస్ వ్యవసాయం చెప్పుకోదగినది. గ్రీన్‌హౌస్ వ్యవసాయం అంటే నియంత్రిత వాతావరణంలో పంటలను పండించడం. గ్రీన్‌హౌస్‌లు ఉష్ణోగ్రత, తేమ, ఇతర అంశాలను నియంత్రించడానికి సాంకేతికతను ఉపయోగించి ఆదర్శవంతమైన పరిస్థితులను సృష్టించడం.ప్రత్యేకంగా తయారు చేసిన ఒక కట్టడంలో పంటలను పండిస్తారు. ఇది సాధారణంగా గాజు లేదా ప్లాస్టిక్ వంటి పారదర్శక పదార్థాలతో నిర్మించబడి ఉంటుంది. దీని వలన సూర్యరశ్మి లోపలికి ప్రసరించి లోపల వేడిని నిలుపుతుంది. ఈ వేడి వలన మొక్కలు వేగంగా, ఆరోగ్యంగా పెరుగుతాయి. గ్రీన్‌హౌస్ వ్యవసాయ ముఖ్య ఉద్దేశం పంటలకు అనుకూలమైన వాతావరణ పరిస్థితులను సృష్టించడం. సూర్యుని కాంతి పైకప్పు ద్వారా లోపలికి ప్రవేశించి భూమిని, మొక్కలను వేడి చేస్తుంది. ఈ వేడిని పైకప్పు బయటికి పోకుండా నిరోధించడం వలన లోపల ఉష్ణోగ్రత పెరుగుతుంది. ఈ ప్రక్రియనే గ్రీన్‌హౌస్ ప్రభావం అంటారు. లోపల ఉష్ణోగ్రత, తేమ, కాంతి, గాలి ప్రసరణ వంటి వాతావరణ పరిస్థితులను నియంత్రించే అవకాశం ఉండడం మూలాన పంటలకు అనుకూలమైన పరిస్థితులను కల్పించి దిగుబడి పెరుగుతుంది.

కాలానుగుణ వైవిధ్యాలతో సంబంధం లేకుండా, గ్రీన్‌హౌస్ వ్యవసాయం ఏడాది పొడవునా పంటల సాగును అనుమతిస్తుంది. నియంత్రిత వాతావరణాన్ని అందించడం ద్వారా గ్రీన్ హౌస్‌లలో మొక్కల పెరుగుదలకు అనువైన పరిస్థితులను నిర్వహించవచ్చు. పెరుగుతున్న కాలాన్ని పొడిగించడం ద్వారా మరింత స్థిరమైన, ఊహించదగిన ఆహార సరఫరా నిర్ధారించబడుతుంది. ఇది వాతావరణ అంతరాయాలకు గురయ్యే అవకాశాన్ని తగ్గిస్తుంది. ఆఫ్-సీజన్‌లో కూడా రైతులు తమ పంటలను వైవిధ్యపరచగల, మార్కెట్ డిమాండ్‌లను తీర్చగల సామర్థ్యం ఫలితంగా మెరుగైన ఆహార భద్రత ఏర్పడుతుంది. ఈ పద్ధతిలో నేలకోతకు గురికాదు. పంటలను తెగుళ్ళు, వ్యాధులు, వాతావరణ వైపరీత్యాల నుండి రక్షించవచ్చు. తక్కువ భూమిలో ఎక్కువ దిగుబడి పొందవచ్చు.

గ్రీన్‌హౌస్ వ్యవసాయం పంట ఉత్పత్తిని పెంచుతుంది. బహిరంగ ప్రదేశంలో పంటలను పండించడం కంటే చదరపు అడుగుకు ఎక్కువ మొక్కలను పెంచవచ్చు. ఇది పంటలకు హాని కలిగించే పక్షులు, ఇతర జంతువుల నుండి పంటలను దూరం ఉంచుతుంది. అధిక విలువైన, వాతావరణ నియంత్రణ అవసరమయ్యే పంటలకు అనుకూలంగా ఉంటుంది. కొన్ని పంటలు గ్రీన్ హౌస్ వాతావరణంలో బాగా పెరుగుతాయి. టమోటాలు, దోసకాయలు, మిరపకాయలు, కరివేపాకు, గులాబీలు, లిల్లీలు, స్ట్రాబెర్రీలు, ద్రాక్ష, పుచ్చకాయలు, ఔషధ మొక్కలు, నారు మొక్కలకు గ్రీన్ హౌస్ వ్యవసాయం మరింత అనుకూలంగా ఉంటుంది. ఎక్కువ నీరు అవసరమైన వరి పంటకు, ఎక్కువ స్థలం, సూర్యరశ్మి అవసరమైన చెరకు, పత్తి పంటలకు, లోతైన నేల అవసరమైన వేరుశనగ, క్యారెట్ వంటి వాటికి, తక్కువ విలువైన పంటలను గ్రీన్‌హౌస్‌లో పండించడం లాభదాయకం కాదు. ఇటువంటి వాటికి గ్రీన్ హౌస్ వ్యవసాయం అంత ఆచరణీయం కాదు. అనేక ప్రయోజనాలు ఉన్నప్పటికీ, కొన్ని ప్రతికూలతలు కూడా ఉన్నాయి.

గ్రీన్ హౌస్ నిర్మాణం, పరికరాల నిర్వహణ అధిక పెట్టుబడి అవసరం. చిన్న, సన్నకారు రైతులకు ఇది చాలా ఖర్చుతో కూడుకున్నది. రైతులకు తగిన సాంకేతిక నైపుణ్యాలు లేవు. ఈ రంగానికి సంబంధించి మన దేశంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ఇంకా పూర్తి స్థాయిలో అందుబాటులోకి రాలేదు. గ్రీన్ హౌస్ లోపల ఉష్ణోగ్రత, తేమ, కాంతిని నియంత్రించడానికి విద్యుత్, నీరు అవసరం. లోపల తేమ, వెచ్చని వాతావరణం వలన తెగుళ్ళు, వ్యాధులు త్వరగా వ్యాప్తి చెందుతాయి. కావలసిన ఉష్ణోగ్రతలను నిర్వహించడానికి, కాంతిని అందించడానికి వెంటిలేషన్ కోసం చాలా విద్యుత్తు అవసరం. ఇది శక్తి వినియోగాన్ని పెంచుతుంది. ఇది పర్యావరణానికి హానికి దారి తీయవచ్చు. ఈ సవాళ్లను అధిగమించడానికి, ప్రభుత్వాలు, రైతులు, పరిశోధకులు కలిసి పనిచేయాలి.

మన దేశంలో గ్రీన్‌హౌస్ వ్యవసాయంవేగంగా అభివృద్ధి చెందుతున్నప్పటికీ అగ్రదేశాలతో పోల్చితే మన దేశ వాటా ఇంకా పరిమితంగానే ఉంది. దీనికి అనేక కారణాలు ఉన్నాయి. గ్రీన్‌హౌస్ వ్యవసాయ విస్తీర్ణం ఇతర దేశాలతో పోలిస్తే తక్కువగా ఉంది. అధిక పెట్టుబడి పెట్టడం లేదు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ఇంకా పూర్తి స్థాయిలో అందుబాటులోకి రాలేదు. దీని వలన రైతులు పూర్తి స్థాయిలో లాభాలు పొందలేకపోతున్నారు. ప్రభుత్వం గ్రీన్ హౌస్ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నప్పటికీ సహకారం మాత్రం అంతంత మాత్రమే ఉంది. పండించిన పంటలను మార్కెట్ చేయడం, విక్రయించడం ఒక సవాలుగా ఉంది. మన దేశంలో గ్రీన్ హౌస్ వ్యవసాయంలో తన వాటాను పెంచుకోవడానికి ఈ సవాళ్ళన్నీ అధిగమించాలి.

ఈ పద్ధతి వ్యవసాయన్ని ప్రోత్సహించడానికి ఇంకా అధికంగా ప్రభుత్వం రాయితీలు, సబ్సిడీ అందించాలి. ముఖ్యంగా, చిన్న, సన్నకారు రైతులను దృష్టిలో ఉంచుకొని బ్యాంకులు, ఆర్థిక సంస్థలు తక్కువ వడ్డీకి రుణాలు ఇవ్వాలి. ఈ చర్యల ద్వారా భారత దేశం గ్రీన్‌హౌస్ వ్యవసాయంలో తన వాటాను పెంచుకోవచ్చు. భారతదేశంలో గ్రీన్ హౌస్ వ్యవసాయం భవిష్యత్తు చాలా ఆశాజనకంగా ఉంది. గ్రీన్ హౌస్ వ్యవసాయం రానున్న రోజులలో విస్తృతంగా వ్యాప్తి చెందుతుందని అంచనా వేస్తున్నారు. గ్రీన్ హౌస్‌లలో సెన్సార్లు, ఆటోమేషన్, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ వంటి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించబడుతుంది.

గ్రీన్ హౌస్ వ్యవసాయం నీటిని ఎరువులను సమర్థవంతంగా ఉపయోగించడం ద్వారా సుస్థిర వ్యవసాయానికి దోహదం చేస్తుంది. తక్కువ స్థలంలో ఎక్కువ దిగుబడిని పొందడానికి వర్టికల్ ఫార్మింగ్ పద్ధతులు ఉపయోగించబడతాయి. నగరాల్లో గ్రీన్ హౌస్‌లను ఉపయోగించి పంటలను పండించడం పెరుగుతుంది. ఇప్పటికే గ్రీన్ హౌస్ వ్యవసాయం అనేక రాష్ట్రాలలో విస్తరిస్తోంది. కూరగాయలు, పువ్వులు, ఇతర విలువైన పంటలను పండిస్తున్నారు. సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెంది, ప్రభుత్వ సహకారం పెరిగితే ఈ రంగం మరింత వృద్ధి చెందుతుంది. సుస్థిర వ్యవసాయ పద్ధతులు, సమర్థవంతమైన నీటి యాజమాన్యంపై దృష్టి సారించడం ద్వారా పర్యావరణ ప్రభావాలను తగ్గించవచ్చు.

# యువత ఉసురు తీస్తున్న బెట్టింగ్



ఆన్‌లైన్ బెట్టింగులలో కాసినో యాప్‌ల నుండి పోకర్, రౌలెట్, బ్లాక్ జాక్, జంగ్లీ, రమ్మీ వంటి వాటితో పాటు లాటరీ యాప్‌లు%ఔ%ఇలా చెప్పుకుంటూ పోతే కోకొల్లలు. ఇవన్నీ ఎక్కడో విదేశాల నుండి నడిపిస్తున్నా మన రాష్ట్రాల్లో మరింత ప్రభావం చూపిస్తున్నాయి. ఇటీవల హైదరాబాద్ మెట్రో రైల్లో ఓ బెట్టింగ్ యాప్‌ను అడ్వర్టైజ్ చేసినప్పుడు పెద్ద ఎత్తున వ్యతిరేకత రావడంతో తొలగించాల్సి వచ్చింది. బెట్టింగ్ యాప్‌లను సినీ, క్రీడా స్టార్లు ప్రమోట్ చేయడంతో ఈ మోజులో సామాన్యులూ పడుతున్నారు. వీటికి తోడు గంజాయి, ఇతర మాదకద్రవ్యాల చెలామణీ విపరీతంగా పెరిగింది. పెద్ద పెద్ద సెలబ్రెటీలు, సినిమా స్టార్లు, రాజకీయ నాయకుల పిల్లలు దొరికిపోవడం చూస్తున్నాం.

ఇక సంక్రాంతి వచ్చిందంటే చాలు. కోడి పందేలు పెద్దఎత్తున జరుగుతాయి. కోర్టులు వీటిని నిషేధించినా రాజకీయ నాయకులే దగ్గరుండి మరీ కోడిపందేలు ఆడించడం చూస్తున్నాం.యువతతో పాటు స్కూల్ పిల్లలు సైతం వారి తల్లిదండ్రుల ఫోన్లలో ఈ యాప్‌లను డౌన్‌లోడ్ చేయడం, ఫోన్ నుండే యుపిఐ ల ద్వారా లక్షల్లో డబ్బులు పోగొట్టుకున్న ఘటనలు మన కళ్ల ముందే కనబడుతున్నాయి. నిర్దిష్టంగా లెక్కలు లేకపోయినా వీటి పర్యవసానంగా ఆత్మహత్యలు చేసుకున్నవారు, తమ ఆస్తులను అమ్ముకున్నవాళ్లు కూడా ఉన్నారు. ఆర్థికంగా అనేక కుటుంబాలు చితికిపోయాయి. వీటి కోసం హత్యలు కూడా జరిగినట్టు వార్తలు. ఈ బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేస్తున్న సెలబ్రెటీలు, యూట్యూబర్లు కొంతమంది%ఔ%ఇవి నిషేధించినవని, వీటి తీవ్రత ఈ స్థాయిలో ఉంటుందని తెలియక ప్రమోట్ చేశామని తప్పించుకుంటున్నారు. ఇదే బెట్టింగ్ క్రీడలో వందల కోట్ల రూపాయలు కాజేసిన వారిపై ఇక్కడ కేసులు నమోదు కావడంతో దుబారు లాంటి దేశాలకు పారిపోయినా ప్రభుత్వాలు కళ్లప్పగించి చూస్తున్నాయి. ఈ బెట్టింగ్ యాప్‌లపై 'పబ్లిక్ గేంబ్లింగ్ యాక్ట్ 1867' వచ్చినా, అనంతర కాలంలో వీటిపై నిర్ణయాధికారం ఆ యా రాష్ట్రాలకు వదిలేయడంతో అడ్డూఅదుపూ లేకుండా పోయింది. మన రాష్ట్రంలో 1974లో ఎ.పి. గేంబ్లింగ్ యాక్ట్ వచ్చినా గోవా, సిక్కిం తదితర రాష్ట్రాల్లో ఉండడంతో ఇక్కడ నియంత్రణ సాధ్యం కాలేదు. ఈ బెట్టింగ్ ఆటల ప్రభావం మరింత పెరగడంతో 2023లో 174 యాప్‌లను నిషేధించినా ఇంకా అనేక యాప్‌లకు అనుమతులు ఉండడం, మరికొన్నిటిని విదేశాల నుండి నిర్వహిస్తుండడంతో ఈ జూదం మోజు మన దేశంలో కూడా తీవ్రంగా ఉంది.

ఈ ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లపై 28 శాతం జి.ఎస్.టి వసూలు చేస్తున్న మన ప్రభుత్వానికి ఏడాదికి 7 వేల కోట్లు ఆదాయం వస్తున్నది. వచ్చే ఏడాది 14 వేల కోట్లు జిఎస్‌టి వసూళ్ల టార్గెట్‌గా పెట్టుకున్నట్లు కేంద్ర రెవెన్యూ సెక్రటరీయే ప్రకటించారంటే దీని ఆదాయంపై ప్రభుత్వానికి ఎంత శ్రద్ధ వున్నదో అర్థమౌతోంది. ప్రజలు ఎలా పోయినా పరవాలేదు. మా ప్రభుత్వానికి ఆదాయం రావాలనే ధోరణి ఇక్కడ స్పష్టంగా కనిపిస్తోంది. అంటే సులభంగా ఆదాయం రావడమనేది ప్రజలకే కాదు, ప్రభుత్వాలకు కూడా అలవాటయ్యిందనే వాదనలకు బలం చేకూర్చినట్లయ్యింది. పన్నుల రూపంలో ఆదాయం వస్తుందనే పేరుతో దీనిపై నియంత్రణ చేయకపోవడం దుర్మార్గం. ఈ ఆన్‌లైన్ జూదానికి యువత బానిసలు అవుతుంటే%ఔ%విలాసాల కోసమో, సులువుగా డబ్బు సంపాదించేయాలనే యావతోనో మోసపోతుంటే%ఔ% అది ప్రమాదమని తెలిసి, తప్పు అని గ్రహించినా ప్రభుత్వాలు ఎందుకని ఎటువంటి నియంత్రణ చర్యలు తీసుకోవడం లేదు? సాంఘికంగా ఇంతటి ప్రభావాన్ని చూపుతున్నవాటిని ఎందుకు నిషేధించలేకపోతున్నవి? కేవలం వీటి ద్వారా ప్రభుత్వాలకు వచ్చే ఆదాయమే కొలమానమా? ఇది పెద్ద మాఫియాగా మారడం, హవాలా రూపంలో డబ్బును చలామణీ చేయడం, ఇవి ప్రభుత్వాలనే శాసించే స్థాయికి వెళ్లాయంటే దీని వెనుక ఉన్న సూత్రధారులు ఎంత బలమైనవారో ఊహించవచ్చు!కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి దేశభక్తి గురించి నిత్యం వల్లె వేస్తూ వుంటుంది. మరి యువత ఈ బెట్టింగ్, జూదం యాప్‌ల ద్వారా నాశనమైపోతుంటే పట్టనట్లుండడం ఏం దేశభక్తి? ఇటువంటి వాటిని నిషేధించవద్దని ఎవరూ చెప్పలేదు. మరి ఎందుకు నిషేధించడం లేదు? అనేక దేశాల్లో 1949 లోనే ఇటువంటి బెట్టింగ్, జూదాలను సంఘ విద్రోహ చర్యలుగా పరిగణించి నిషేధించాయి. మన దేశంలో కూడా దేశవ్యాప్తంగా ఒకే చట్టం రావాలి. వీటిని అడ్డగోలుగా ప్రమోట్ చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. వీటి సూత్రధారులను, మోసగించి విదేశాలకు పారిపోయిన వారిని దేశంలోకి రప్పించి వెంటనే అరెస్టు చేసి శిక్షించాలి. యువత బెట్టింగ్, జూదం, మాదక ద్రవ్యాలకు బానిసలు కాకుండా కౌన్సిలింగ్ సెంటర్ల ద్వారా పరివర్తన కలిగించాలి. యువతకు ఉపాధి కల్పనపై ఇచ్చిన హామీలను ప్రభుత్వాలు అమలు చేయాలి.

# ఆర్‌సీబీ అదుర్స్.. ముంబైపై ఉత్కంఠ విజయం










ముంబై: ఐపీఎల్‌లో మరో ఉత్కంఠ పోరు అభిమానులను ఊపేసింది. ఫ్యాన్స్‌ను మునివేళ్లపై నిలబెడుతూ ఆఖరి వరకు నువ్వానేనా అన్నట్లు సాగిన పోరులో ముంబై ఇండియన్స్‌పై రాయల్ చాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ)దే పైచేయి అయ్యింది. సోమవారం వాంఖడేలో జరిగిన హోరాహోరీ పోరులో ఆర్‌సీబీ 12 పరుగుల తేడాతో ముంబైపై అద్భుత విజయం సాధించింది. తొలుత విరాట్ కోహ్లీ(42 బంతుల్లో 67, 8 ఫోర్లు, 2 సిక్సర్లు), కెప్టెన్ రజత్ పటీదార్ (32 బంతుల్లో 64, 5 ఫోర్లు, 4 సిక్సర్లు) సమయోచిత ఇన్నింగ్స్‌లకు తోడు ఆఖర్లో జితేశ్ శర్మ (19 బంతుల్లో 40 నాటౌట్, 2 ఫోర్లు, 4 సిక్సర్లు) మెరుపులతో మొదట బ్యాటింగ్ చేసిన బెంగళూరు నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 221 పరుగుల భారీ స్కోరు చేసింది.

ఆర్‌సీబీ బ్యాటర్ల ధాటికి ముంబై బౌలర్లు సొంత వేదికలో ఘోరంగా విఫలమయ్యారు. గాయంతో మూడు నెలల విరామం తర్వాత ఫీల్డ్‌లోకి వచ్చిన బుమ్రా(0/29) వికెట్లు తీయకపోయినా ఆకట్టుకున్నాడు. రికార్డు ఛేదనలో ముంబై 20 ఓవర్లు ముగిసేసరికి 209/9 స్కోరు చేసింది. తిలక్‌వర్మ(56), హార్దిక్ పాండ్యా(42) పోరాడినా ఫలితం లేకపోయింది. కృనాల్ పాండ్యాకు నాలుగు వికెట్లు దక్కాయి.

కొండంత లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో ముంబై ఇన్నింగ్స్ ధాటిగానే మొదలైంది. పవర్ ప్లేలో వేగంగా ఆడట్లేదన్న విమర్శలెదుర్కొన్న రోహిత్ (9 బంతుల్లో 17, 2 ఫోర్లు, 1 సిక్స్).. 6, 4, 4తో ఇన్నింగ్స్‌ను జోష్‌తోనే ఆరంభించాడు. యష్ దయాల్ రెండో ఓవర్లో రెండు బౌండరీలు సాధించిన హిట్‌మ్యాన్.. ఇన్‌స్వింగర్‌గా వేసిన నాలుగో బంతికి క్లీన్‌బౌల్డ్ అయ్యాడు. భువీ బౌలింగ్‌లో రెండు ఫోర్లు కొట్టిన రికెల్టన్ (17).. హెజిల్‌వుడ్ ఓవర్లో వికెట్ల ముందు బలయ్యాడు.

ఈ క్రమంలో విల్ జాక్స్ (18 బంతుల్లో 22, 2 ఫోర్లు, 1 సిక్స్), సూర్యకుమార్ యాదవ్ (26 బంతుల్లో 28, 5 ఫోర్లు) ఇన్నింగ్స్‌ను పునర్నిర్మించారు. మూడో వికెట్‌కు ఈ జోడీ 41 పరుగులు జతచేసింది. కానీ ఆశించిన స్థాయిలో వేగంగా ఆడకపోయిన ఈ ద్వయం రెండు ఓవర్ల వ్యవధిలో పెవిలియన్ చేరింది. చివరి 8 ఓవర్లలో ఆ జట్టు విజయానికి 124 పరుగులు అవసరమనగా%ో% సుయాన్స్ 13వ ఓవర్లో తిలక్ 6, 4, 4 తో 17 పరుగులు రాబట్టాడు. హెజిల్‌వుడ్ మరుసటి ఓవర్లో హార్దిక్.. 6, 4, 6, 4 బాదడంతో ముంబైలో గెలుపుపై ఆశలు చిగురించాయి. అదే జోష్‌ను ఆఖరి వరకు కొనసాగించినా కృనాల్ ఒకే ఓవర్లో మూడు వికెట్లు తీసి ముంబైకి ఓటమి వైపు నిలిపాడు.

టాస్ ఓడి బ్యాటింగ్‌కు వచ్చిన బెంగళూరుకు మొదటి ఓవర్ రెండో బంతికే తొలి దెబ్బ తగిలింది. తొలి ఓవర్లలో వికెట్లు తీయడం అలవాటుగా మార్చుకున్న ట్రెంట్ బౌల్ట్ (2020 సీజన్ నుంచి ఫస్ట్ ఓవర్‌లో బౌలింగ్ చేస్తూ అతడు తీసిన వికెట్లు–31).. రెండో బంతికే ఫిల్ సాల్ట్ (4)ను క్లీన్‌బౌల్డ్ చేశాడు. కానీ ఆ ఆనందం ముంబైకి ఎక్కువసేపు నిలువలేదు. పడిక్కల్ (22 బంతుల్లో 37, 2 ఫోర్లు, 3 సిక్సర్లు)తో జతకలిసిన కోహ్లీ.. బెంగళూరు స్కోరుబోర్డును పరుగులు పెట్టించాడు.బౌల్ట్ 3వ ఓవర్లో మూడో బంతికి బ్యాక్‌వర్డ్ స్కేర్ లెగ్ దిశగా పడిక్కల్ భారీ సిక్సర్ బాదాడు. బుమ్రాకు కోహ్లీ సిక్సర్‌తో స్వాగతం పలికాడు. విల్ జాక్స్ 5వ ఓవర్లో రెండు ఫోర్లు కొట్టడంతో 5 ఓవర్లకే ఆర్‌సీబీ స్కోరు 50 పరుగుల మార్కును దాటింది. చాహర్ 6వ ఓవర్లో పడిక్కల్.. 6, 6, 4 బాదడంతో మ్యాచ్‌లో హార్దిక్ మళ్లీ అతడికి బంతినిచ్చే సాహసం చేయలేదు. స్లాగ్‌స్వీప్‌తో సిక్సర్‌గా మలిచిన కోహ్లీ.. 29 బంతుల్లోనే అర్ధసెంచరీని పూర్తిచేశాడు. కానీ అదే ఓవర్లో పడిక్కల్ ఔట్ కావడంతో 91 పరుగుల రెండో వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది.

## రజత్, జితేశ్ రచ్చ రచ్చ

పడిక్కల్ స్థానంలో వచ్చిన సారథి పటీదార్.. క్రీజులో కుదురుకునేదాకా ఆచితూచి ఆడాడు. తానెదుర్కొన్న తొలి 10 బంతుల్లో రజత్ చేసినవి 8 పరుగులే. కానీ హార్దిక్ 13వ ఓవర్ నుంచి రజత్ గేర్ మార్చాడు. ఆ ఓవర్లో రెండు బౌండరీలు రాబట్టిన అతడు.. శాంట్నర్ 14వ ఓవర్లో రెండు సిక్సర్లు బాదాడు. కానీ కోహ్లీ.. హార్దిక్ 15వ ఓవర్లో డీప్ స్కేర్ వద్ద నమకు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. ఇదే ఓవర్లో లివింగ్‌స్టన్ బుమ్రా చేతికి చిక్కాడు. కానీ రజత్‌కు జితేశ్ జతకలవడంతో ముంబై బౌలర్లు బెంబేలెత్తిపోయారు. బౌల్ట్ 16వ ఓవర్లో జితేశ్.. 4,6 బాదగా రజత్ ఓ బౌండరీతో 18 పరుగులొచ్చాయి. ఇక హార్దిక్ 17వ ఓవర్లో అయితే ఈ ఇద్దరూ.. 23 పరుగులు పిండుకున్నారు. ఈ ద్వయం ఐదో వికెట్‌కు 27 బంతుల్లోనే 69 పరుగులు జోడించింది. చివరి నాలుగు ఓవర్లలో బెంగళూరు 70 పరుగులు పిండుకుంది.

## కోహ్లీ ఏ13 వేలు

ఈ మ్యాచ్‌లో 17 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్దకు చేరగానే కోహ్లీ టీ20 ఫార్మాట్‌లో 13వేల పరుగుల మైలురాయిని అధిగమించాడు. భారత్ నుంచి ఈ జాబితాలో చోటు దక్కించుకున్న తొలి క్రికెటర్‌గా కోహ్లీ రికార్డులకెక్కాడు. ఈ క్రమంలో కోహ్లీ 9 శతకాలు, 98 అర్ధ సెంచరీలు నమోదు చేయడం విశేషం. 386 ఇన్నింగ్స్‌లో ఈ ఘనత సాధించిన కోహ్లీ ఓవరాల్‌గా ఐదో స్థానంలో నిలిచాడు. క్రిస్ గేల్ (14,562), అలెక్స్ హేల్స్ (13,610), షోయబ్ మాలిక్ (13,557), కీరన్ పొలార్డ్ (13,537) కోహ్లీ కంటే ముందున్నారు.

సంక్షిప్త స్కోర్లు:

బెంగళూరు: 20 ఓవర్లలో 221/5 (కోహ్లీ 67, రజత్ 64, బౌల్ట్ 2/57, హార్దిక్ 2/45)

ముంబై: 20 ఓవర్లలో 209/9 (తిలక్ 56, హార్దిక్ 42, కృనాల్ 4/45, హాజిల్‌వుడ్ 2/37)




## పాయింట్ల పట్టిక

| జ | మ్యా | గె | ఓ | పా | ర.రే |
|---|---|---|---|---|---|
| ఢిల్లీ | 3 | 3 | 0 | 6 | 1.25 |
| గుజరాత్ | 4 | 3 | 1 | 6 | 1.03 |
| బెంగళూరు | 4 | 3 | 1 | 6 | 1.01 |
| పంజాబ్ | 3 | 2 | 1 | 4 | 0.07 |
| కోల్‌కతా | 4 | 2 | 2 | 4 | 0.07 |
| లక్నో | 4 | 2 | 2 | 4 | 0.04 |
| రాజస్థాన్ | 4 | 2 | 2 | 4 | -0.18 |
| ముంబై | 5 | 1 | 4 | 2 | -0.01 |
| చెన్నై | 4 | 1 | 3 | 2 | -0.89 |
| హైదరాబాద్ | 5 | 1 | 4 | 2 | -1.62 |


నోట్: జ–జట్టు, మ్యా. మ్యాచ్, గె–గెలుపు, ఓ–ఓటమి, పా–పాయింట్లు, ర.రే–రన్‌రేట్

# తలనొప్పిని తేలిగ్గా తీసుకోవద్దు!

**బ్రెయిన్ ట్యూమర్...**

తలనొప్పే కదా అనుకుంటే దాని వెనుక ప్రమాదం ఉండొచ్చు. మందులు వాడినా తలనొప్పి తగ్గదు. కాని పెరుగుతూ ఉంటుంది. రెండు వారాల వరకు అలాగే ఉందంటే మెదడులో ఏ కణితో ఉందేమో అని అనుమానించాలంటున్నారు వైద్యులు. మెదడులో ఏర్పడిన కణితివల్ల ఇంట్రా క్రేనియల్ ప్రెషర్ పెరిగి, ఆయా నరాలపై ప్రభావం పడుతుంది. అందుకే తలనొప్పితో పాటు వాంతులు, చూపు మసకబారడం, ఫిట్స్ లాంటివి వస్తాయి. వీటిని ఏమాత్రం నిర్లక్ష్యం చేయొద్దు.

మెదడులో ఏర్పడే కణితులు క్యాన్సర్ వల్లనే కాదు.., క్యాన్సర్ కాని కణుతులు కూడా ఏర్పడవచ్చు. వీటిని బినైన్ ట్యూమర్లు అంటారు. మెనింజోమాస్, ష్వానోమాస్, పిట్యుటరీ ట్యూమర్లు సాధారణంగా బినైన్ కణితులే ఉంటాయి. గ్లయోమాస్, మెడ్యులో బ్లాస్టోమాస్, లింఫోమాస్ లాంటివి క్యాన్సర్ కణుతులు. ట్యూమర్ ఏర్పడిన భాగాన్ని బట్టి క్యాన్సర్ల పేర్లు ఉంటాయి. న్యూరోఎపిథీలియల్ కణజాలాల నుంచి పుట్టేవి సాధారణంగా గ్లయల్ ట్యూమర్లు అయి ఉంటాయి. వీటిలో ఆస్టియోసైటోమాస్, ఆలిగోడెంట్రో గ్లయోమాస్, ఎపెన్‌డైమోమాస్ ప్రధానమైనవి. ష్వానోమాస్, న్యూరోఫైబ్రోమాస్ కణుతులు క్రేనియల్ లేదా స్పైనల్ నరాల నుంచి పుడుతాయి. మెదడు పొరలనుంచి పుట్టేవి మెనింజోమాస్. పిట్యుటరీ గ్రంథిలో రెండు రకాల కణుతులు ఏర్పడుతాయి. కొన్ని గ్రంథి పనితీరును దెబ్బతీస్తాయి. కొన్ని నాన్ ఫంక్షనల్ భాగాల్లో ఏర్పడుతాయి. ఫంక్షనల్ ట్యూమర్లు – ప్రొలాక్టినోమాస్, గ్రోత్ హార్మోన్ సెక్రిటింగ్ ట్యూమర్లు. కాగా నాన్ ఫంక్షనల్ ట్యూమర్లను అడినోమాస్ అంటారు. ఇవి గాకుండా లింఫోమాస్, జెర్మ్ సెల్ ట్యూమర్లు, మెటాస్టాటిక్ ట్యూమర్లు కూడా మెదడులో ఏర్పడుతుంటాయి.



**లక్షణాలు...**

మెదడు పై భాగం (సుప్రా టెంటోరియల్ విభాగం – సెరిబ్రమ్)లో అంటే ఫ్రంటల్ లోబ్‌లో కణితి ఏర్పడినప్పుడు జ్ఞాపక శక్తి తగ్గిపోతుంది. ప్రవర్తనలో మార్పులు, మూత్ర విసర్జనలో సమస్యలు, కాళ్లూచేతులు బలహీనం అవుతాయి. మాటపై కూడా ప్రభావం పడుతుంది. పెరిటల్ లోబ్‌లో కణితి ఉంటే స్పర్శ దెబ్బతింటుంది. చేతితో ఏదైనా పట్టుకున్నా స్పర్శ తెలియదు. టెంపోరల్ లోబ్‌లో కణితి ఉంటే వినికిడి, వాసనలకు సంబంధించిన సమస్యలు వస్తాయి. ఏ శబ్దమూ లేకపోయినా ఏదో వినిపిస్తుంది. ఏమీ లేకపోయినా వాసన వస్తుంది.

ఆక్సిపీటల్ లోబ్‌లో కణితి ఉంటే దృష్టి క్షేత్రంలో లోపాలు వస్తాయి. ఎదురుగా ఉన్నది మొత్తం కనిపించదు.

మెదడు కింది భాగంలో (ఇంట్రా టెంటోరియల్ విభాగం – బ్రెయిన్ స్టెమ్, సెరిబెల్లమ్, క్రేనియల్ నరాలు) కణితి ఏర్పడినప్పుడు నడకలో సమస్య అంటే సరిగ్గా నడవలేరు. తూలుతూ ఉంటారు. మింగడం, మాటలో సమస్య ఉంటుంది. కంట్రోల్ లేకుండా కళ్లు పైకీ కిందకీ, పక్కలకీ కదిలిస్తుంటారు. (నిస్టేగ్మస్).

**చికిత్స...**

ముందుగా మెదడుకు సిటి స్కాన్ చేస్తారు. ఆ తరువాత కణితి ఏ గ్రేడ్‌లో ఉందో తెలుసుకోవడానికి కాంట్రాస్ట్‌తో ఎంఆర్‌ఐ చేస్తారు. ఒకవేళ అది మెటాస్టాసిస్ అని బయటపడితే ఏ అవయవం దగ్గర కణితి మొదలైందో తెలుసుకోవడానికి పెట్–సిటి చేస్తారు. సాధారణంగా 3 సెంటీమీటర్ల సైజు కన్నా చిన్నగా ఉండే ట్యూమర్లకు, ష్వానోమాస్‌కి సర్జరీ అవసరం ఉండదు. రేడియోథెరపీతో చికిత్స చేస్తారు. సర్జరీని జనరల్ అనెస్తీషియాలో చేయొచ్చు. లేదా అవేక్ సర్జరీ కూడా చేయొచ్చు. దీన్ని అవేక్ క్రేనియాటమీ అంటారు. కదలికలను కంట్రోల్ చేసే మోటార్ భాగంలో అంటే ఫ్రంటల్ లోబ్‌లో కణితులు ఏర్పడినప్పుడు జనరల్ అనెస్తీషియా ఇవ్వడం కన్నా అవేక్ క్రేనియాటమీ మంచి ఫలితాన్ని ఇస్తుంది. కణితిలో కొంచెం భాగం తీసేసి పేషెంట్ మెలకువతో ఉంటాడు కాబట్టి కాళ్లూ చేతుల కదలిక ఎలా ఉందో చెక్ చేయడం దీనివల్ల సాధ్యమవుతుంది.

కొన్నిసార్లు కణితిని తీయడానికి ముట్టుకోగానే కదలిక ప్రభావితం కావొచ్చు. ఇలాంటప్పుడు దాన్ని శస్త్రచికిత్సతో తీయకుండా, కీమో లేదా రేడియేషన్ ఇస్తారు. కదలికలు దెబ్బతినకుండా సర్జరీ చేయడం ఈ విధానంలో సాధ్యపడుతుంది.

**స్టీరియోటాక్టిక్ బయాప్సీ...**

పుర్రె తెరువకుండా దాదాపు 2 మి.మీ. రంధ్రం చేసి, దాని గుండా చిన్న సూదిని పంపి చేసే బయాప్సీ ఇది. ఈ విధానంలో మొదట తలకు ఒక ఫ్రేమ్ ఫిక్స్ చేస్తారు. లోకల్ అనెస్తీషియా ఇస్తారు. తరువాత సిటి/ఎంఆర్‌ఐ చేస్తారు. అప్పుడు కొన్ని కొలతల ఆధారంగా సూదిని ఎక్కడి నుంచి, ఎంత లోతు వరకు లోపలికి పంపాలనేది నిర్ణయిస్తారు. ఆ సూదితో బయాప్సీ తీస్తారు.



స్టీరియాటాక్టిక్ బయాప్సీ సాధారణంగా వృద్ధులు, జనరల్ అనెస్తీషియా ఇవ్వలేని వాళ్లకు, ఎక్కువ చోట్ల కణితులున్నవాళ్లకు, కణితి మెదడులో లోతుగా, లోపలి కణజాలాల్లో ఏర్పడినప్పుడు, మోటార్ కార్టెక్స్, థాలమస్, బ్రెయిన్ స్టెమ్ లాంటి కీలకమైన భాగాల్లో కణితులు ఏర్పడినప్పుడు ఈ రకమైన బయాప్సీ చేస్తారు. సాధారణంగా మెదడులో లోతుగా ఉన్న కణజాలాల్లో ఏర్పడే కణితులు క్యాన్సర్‌వే అయివుంటాయి. వీటికి కీమో లేదా రేడియేషన్ ఇస్తారు. ఎక్కువ చోట్ల కణితులుండడానికి కారణం టిబి అవ్వొచ్చు.

**కారణాలు...**

డిఎన్‌ఎలో ఉత్పరివర్తనాలు (మార్పులు) సంభవించడం ట్యూమర్ సప్రెసార్ జీన్స్ (పి53) ఇన్‌హిబిషన్ వల్ల అసాధారణ పెరుగుదల కనిపిస్తుంది.

**వంశపారంపర్య కారణాలు –** న్యూరోఫైబ్రోమాస్, వాన్ హిప్పెల్ లిండో (విహెచ్‌ఎల్) సిండ్రోమ్ లాంటివి తీవ్రమైన గాయాలు (ట్రామా)

**ఆధునిక సర్జరీలు**

**మైక్రోస్కోపిక్ సర్జరీ –** మెదడు లోపలి భాగాలను మాగ్నిఫై చేసి చూపిస్తుంది కాబట్టి నార్మల్‌గా ఉన్న మెదడు కణజాలానికి, ట్యూమర్ కణజాలానికి మధ్య తేడా స్పష్టంగా తెలుస్తుంది.

**ఎండోస్కోపిక్ సర్జరీలు –** పిట్యుటరీ కణితులకు ముక్కులో నుంచి వెళ్లి కణితి తీస్తారు.

**అల్ట్రాసోనిక్ యాస్పిరేటర్**


**ఇంట్రా ఆపరేటివ్ ఎంఆర్‌ఐ –** సర్జరీ తరువాత ఆపరేషన్ బెడ్ మీదనే ఎంఆర్‌ఐ చేసి ఇంకా ఎంత ట్యూమర్ తీయాలి అనేది చూసుకోవచ్చు. రికరెన్సీ తగ్గించొచ్చు.

**న్యూరో నావిగేషన్ –** తలపై ప్రోబ్ పెట్టగానే ట్యూమర్ ఏ భాగంలో ఉందో చూపిస్తుంది. కాబట్టి ట్యూమర్ ఉన్న భాగంలోనే కట్ చేసి ఆపరేషన్ చేయొచ్చు. మొత్తం ఓపెన్ చేయాల్సిన అవసరం ఉండదు.

**సర్జరీ తరువాత...**

బయాప్సీలో కణితి బినైన్ దా, క్యాన్సర్‌దా అనేది తెలిసిపోతుంది. బినైన్ ట్యూమర్ అయితే 6 నెలలకు ఒకసారి ఫాలోఅప్‌కు రమ్మంటారు. క్యాన్సర్ కణితి అయితే రేడియేషన్, కీమోథెరపీ కోసం క్యాన్సర్ స్పెషలిస్టు దగ్గరికి పంపిస్తారు.

# మానసిక సమస్యల్లో మన దేశమే టాప్!....



శరీరానికి ఏ చిన్న దెబ్బ తగిలినా డాక్టర్ దగ్గరికి పరుగులు తీస్తాం. అదే.. మనసుకు గాయమైతే ఏడుస్తూ కూచుంటాం. అందుకే మనదేశంలో మానసిక సమస్యలు, డిప్రెషన్లు, ఆత్మహత్యలు, సైకోపతిక్ సమస్యలు ఎక్కువౌతున్నాయి. ప్రపంచంలోనే చైనాతో పాటుగా ఈ అంశంలో మనమే ముందున్నామని, ఇప్పటికైనా మేల్కోవాలని సూచిస్తున్నాయి ఇటీవలి అధ్యయనాలు. ప్రపంచవ్యాప్తంగా మానసిక సమస్యలున్నవాళ్లు చికిత్స తీసుకోకుండా ఉన్నవాళ్లలో మూడొంతుల మంది ఇండియా, చైనా దేశాల్లోనే ఉన్నారని ఇటీవలి అధ్యయనంలో తేలింది. లండన్ స్కూల్ ఆఫ్ హైజిన్ అండ్ ట్రాపికల్ మెడిసిన్‌కి చెందిన ప్రొఫెసర్ విక్రమ్ పటేల్ బృందం నిర్వహించిన అధ్యయనంలో ఆలోచించాల్సిన అంశం వెలుగుచూసింది. ఈ అధ్యయన ఫలితాలను ప్రముఖ అంతర్జాతీయ పత్రిక లాన్సెట్ ప్రచురించింది. ఇండియా, చైనా దేశాల్లో కలిపి 2.5 బిలియన్లకు పైగా జనాభా ఉంది. అంటే ప్రపంచ జనాభాలో ఇది 38 శాతం. మానసిక, న్యూరలాజికల్ సమస్యలతో ఉన్నవాళ్లలో మూడొంతుల మంది ఈ రెండు దేశాల్లోనే ఉన్నారు. అంటే అభివృద్ధి చెందిన దేశాల్లో కన్నా ఈ సంఖ్య ఎక్కువ. వీళ్లు చికిత్స తీసుకోకుండా ఇలాగే ఉంటే 2025 నాటికి 39.6 మిలియన్ల సంవత్సరాల ఆరోగ్యకరమైన జీవితాన్ని చైనీయులు, 38.1 మిలియన్ సంవత్సరాల ఆరోగ్యకరమైన జీవితాన్ని భారతీయులు కోల్పోతారని అధ్యయనకారులు హెచ్చరిస్తున్నారు. మానసిక వైద్యం కోసం తగినంత బడ్జెట్ లేకపోవడం, మానసిక వైద్య నిపుణులు చాలా తక్కువ సంఖ్యలో ఉండడం, గ్రామాల్లో మానసిక సేవలు లభించకపోవడం లాంటి కారణాలు ఒక ఎత్తయితే, మానసిక వైద్యం పట్ల ఉన్న అనేక రకాల అపోహలు ఈ పరిస్థితికి మరో కారణం. చైనాలో సైకోటిక్ వ్యాధులతో బాధపడుతున్నవాళ్లలో 40 శాతం మందికి చికిత్స అందడం లేదు. కాగా, మనదేశంలో ప్రతి 10 మందిలో ఒకరికి మాత్రమే సరైన మానసిక వైద్యం అందుతోంది. శరీరానికి వైద్యం ఎంత అవసరమో, మానసికమైన సమస్యలకు కూడా వైద్యసహాయం అంతే ముఖ్యమని ఇప్పటికైనా అర్థం చేసుకోవాల్సిన సమయం ఆసన్నమైంది.

# రక్తాన్ని పెంచే ఇనుము సులభంగా శరీరానికి చేరాలంటే...



ఆడపిల్లల్లో రక్తహీనత అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఎదిగే వయసులో సరైన పోషకాలు అందకపోతే తరువాత రకరకాల సమస్యలు వస్తాయి. ఆడపిల్లలకు రక్తవృద్ధిని పెంచే ఇనుము ఉండే ఆహారం ఎక్కువగా ఇవ్వాలి. అయితే చాలా సందర్భాల్లో ఇనుము ఎక్కువగా లభించే బీట్‌రూట్లు, చిక్కుళ్లను తరచూ తీసుకున్నా రక్తవృద్ధి కనిపించదు. ఇందుకు కారణం చిన్న పొరపాట్లే. అందుకే...

– సాధారణంగా చిక్కుళ్ల వంటి కూరగాయల కన్నా చేపలు, ఇతర మాంసాహారం ద్వారా లభించే ఇనుమును మన శరీరం చాలా త్వరగా, ఎక్కువగా గ్రహిస్తుంది. కాబట్టి కూరగాయలతో పాటు కొద్ది మాంసాహారాన్ని కూడా తీసుకుంటే ఇనుము శోషణ బాగుంటుంది.

– కూరగాయల నుంచి శరీరానికి ఇనుము సులభంగా చేరాలంటే వీటితో పాటు విటమిన్–సి లభించే నారింజ, బత్తాయి, టొమాటో వంటి సిట్రస్ పండ్లు కూడా తీసుకోవాలి. సిట్రస్ ఫలాలు ఇనుము శోషణను వేగవంతం చేస్తాయి. భోజనం కాగానే ఈ పండు తీసుకుంటే బావుంటుంది.

– గోధుమ అన్నం, వరి, జొన్నలు, సజ్జలు, చింతపండు వంటి వాటిలో ఉండే టానిన్లు ఆకుకూరల నుంచి లభించే ఇనుము శరీరానికి చేరకుండా అడ్డుకుంటాయి. కాబట్టి ఆకుకూరలను పైవాటితో కలిపి తీసుకోకూడదు.

– అల్పాహారం లేదా భోజనం చేయగానే టీ, కాఫీలు తాగడం చాలామందికి అలవాటు. కాని ఇవి ఇనుమును శరీరం గ్రహించకుండా ఆటంకపరుస్తాయి. కాబట్టి ఈ అలవాటును మానుకోవడం మంచిది.



# ఇవి తింటే.. ఆరోగ్యం మీ వెంటే..!

పండ్లు, కాయగూరలు, గింజలు, పప్పులు, కందమూలాలు, సుగంధ ద్రవ్యాలు ప్రకృతి మనకు అందించిన ఆరోగ్యవరాలు. ఆయా సీజన్లలో పండే పండ్లను తినడం అంటే ఆరోగ్యాన్ని పెంచుకుంటున్నట్టే. అన్నంతో పాటుగా ప్రకృతిసిద్ధమైన పండ్లు, కూరగాయలు, ఇతర తృణధాన్యాలను ఆహారంగా తీసుకుంటే శరీరానికి కావలసినన్ని పోషకాలు సంపూర్ణంగా లభిసాయి. ఇదే ఉత్తమమైన, ఆరోగ్యకరమైన జీవనవిధానమని ప్రకృతి వైద్యం చెబుతుంది. కొన్ని రకాల ఆహారపదార్థాలు మిగిలిన వాటితో పోలిస్తే చాలా తేలిగ్గా మనకు కావాల్సిన పోషకాలను అందించడంలో సహాయపడతాయి. అలాంటి వాటిలో కొన్ని...

ఉసిరికాయలు : వీటిని ఆహారంలో తీసుకుంటే చెడుకొవ్వును, రక్తంలోని చక్కెరను, ట్రైగ్లిజరైడ్స్‌ను తగ్గిస్తాయి. అంతేగాక వీటిలో సి–విటమిన్ పుష్కలంగా ఉంటుంది. వ్యాధినిరోధక శక్తిని పెంచుతుంది.

ఎలా తినాలి? : ప్రతిరోజూ ఒక టేబుల్‌స్పూన్ ఉసిరి రసాన్ని తేనెతో కలిపి సలాడ్ చేసుకుని తినవచ్చు. లేదా ఉసిరిరసాన్ని నీళ్లలో కలుపుకొని ఉదయంపూట తాగవచ్చు.

చిక్కుళ్లు : బీన్స్‌లోని ప్రొటీన్లు, పీచు బరువును నియంతిచుకోవడానికి తోడ్పడతాయి. గుండెజబ్బు, క్యాన్సర్ లాంటి వ్యాధులను నివారిస్తాయి. వీటిలో యాటిఆక్సిడెంట్లు విరివిగా లభిస్తాయి.

ఎలా తినాలి? : ఉడకబెట్టిన బీన్స్‌ను స్నాక్స్‌గా తీసుకోవచ్చు. లేదా సూప్‌లు, సలాడ్‌లలో కలిపి కూడా తినవచ్చు.

బీట్‌రూట్ : బీట్‌రూట్‌లలో ఫోలేట్, మాంగనీస్, పొటాషియం తగిన మోతాదులో ఉంటాయి. శక్తివంతమైన యాంటి ఆక్సిడెంట్లు కూడా ఉంటాయి. వీటిని ఎక్కువగా తినడం వల్ల రక్తవృద్ధి కూడా ఉంటుంది.

ఎలా తినాలి? : పచ్చి బీట్‌రూట్ తురుమును సలాడ్‌లలో కలిపి, లేదా కొత్తిమీరతో తినవచ్చు.

బ్లూబెర్రీస్ : బ్లూబెర్రీలలోని పీచు, యాంటి ఆక్సిడెంట్లు వాపు, నొప్పులను తగ్గిస్తాయి. ఇది గుండెజబ్బులను నివారించడమే కాకుండా పెద్దపేగు క్యాన్సర్ రాకుండా కాపాడుతుంది కూడా.

ఎలా తినాలి? : ఓట్స్, మొలకలు, పెరుగన్నంతో కలిపి తినవచ్చు. లేదా బేకింగ్ కోసం వాడవచ్చు.

పెరుగు : దీనిలోని మంచి బాక్టీరియా జీర్ణక్రియకు ఉపయోగపడుతుంది. రోగనిరోధక శక్తి పెరుగుతుంది. దీనిలో ప్రొటీన్లు, కాల్షియం చాలా ఎక్కువ.

ఎలా తినాలి? : అన్నంలో కలుపుకొని తినడమే కాకుండా పండ్లముక్కలు వేసుకుని కూడా తినవచ్చు. కొత్తిమీర చల్లుకుని తిన్నా బావుంటుంది. తాజా పెరుగును అలాగే తినేయవచ్చు.

కోడిగుడ్లు : కోడిగుడ్లలో ప్రొటీన్లు, ఫ్యాటీ ఆమ్లాలు, విటమిన్లు, మినరల్స్ సమృద్ధిగా ఉంటాయి.

ఎలా తినాలి? : బాగా ఉడకబెట్టి, మెత్తగా చేసి, అందులో కొద్దిగా ఉప్పు చల్లి, ఆలివ్ నూనెతో కలిపి తింటే మంచిది.

మెంతులు : ఇవి రక్తంలో గ్లూకోజ్ నిల్వలను తగ్గిస్తాయి. వీటిలో ఉండే పీచుపదార్థాలు చెడు కొవ్వు, ట్రైగ్లిజరైడ్స్ పెరగకుండా నివారిస్తుంది.

ఎలా తినాలి? : ఒక టేబుల్ స్పూన్ మెంతిపిండిని చపాతీపిండిలో కలుపుకోవచ్చు. లేదా తగినంత పిండిని ఇతర కూరల్లో వేసుకోవచ్చు.

వెల్లుల్లి : ఒక టేబుల్ స్పూన్ పచ్చి వెల్లుల్లిని రోజూ క్రమం తప్పకుండా తీసుకోవడం ద్వారా చెడుకొవ్వును, అధిక రక్తపోటును తగ్గించుకోవచ్చు.

ఎలా తినాలి? : వీటిని అతి చిన్న ముక్కలుగా తరిగి సలాడ్‌లలోను, సూప్‌లలోను, సాస్‌లోను కలుపుకోవచ్చు.

అల్లం : రక్తప్రసరణకు తోడ్పడే అల్లం కీళ్లవాతం, గుండెజబ్బులు, తలనొప్పులు, తిమ్మిరిని కూడా తగ్గిస్తుంది.

ఎలా తినాలి ?: సూప్‌లలో, సాస్‌లలో కలుపుకొని తినొచ్చు. టీలో వేసుకోవచ్చు. ప్రతిరోజూ ఒక టేబుల్ స్పూన్ అల్లం తప్పనిసరిగా తినాలి.

తేనె : మన జీర్ణకోశంలో ఉండే మంచి బాక్టీరియాను పెంచుతుంది తేనె. అంతేకాదు, శ్వాసకోశ సంబంధమైన ఇబ్బందులను తగ్గించడానికి కూడా పనికొస్తుంది.

ఎలా తినాలి? : పెరుగుతోనో, టీలోనో లేదా బ్రెడ్‌పైన రాసుకుని గాని తినవచ్చు.

పుట్టగొడుగులు : వీటిలో కేలరీలు చాలా తక్కువ. శక్తివంతమైన యాంటి ఆక్సిడెంట్లు, విటమిన్లు ప్రత్యేకించి విటమి బి, మినరల్స్ ఎక్కువగా ఉంటాయి.

ఎలా తినాలి? : ఆలివ్ నూనెలో వేయించుకుని, ఇంట్లో చేసుకున్న పిజ్జా, పాస్తాల మీద చిన్న చిన్న ముక్కలుగా చల్లుకుని తినవచ్చు.

ఓట్స్ : వీటిలో పీచు బాగా ఉంటుంది. గుండెకు ఆరోగ్యాన్నిచ్చే తృణధాన్యాలలో ఇది ఒకటి. ఎల్‌డీఎల్ కొవ్వును కరిగిస్తుంది.

ఎలా తినాలి? : పాలలో కలిపి, తేనెలో కలిపి, ఇతర ధాన్యపు మొలకలతో కలిపి రకరకాల పదార్థాలు చేసుకుని తినవచ్చు.

గుమ్మడి గింజలు : వీటిలో ప్రొటీన్లు, పీచు, మంచి కొవ్వు, స్టిరాల్స్ ఉన్నాయి. ఇవి ఎల్‌డిఎల్ కొవ్వును కరిగిస్తాయి.

ఎలా తినాలి? : సలాడ్‌లతో కలిపి లేదా వేడిగా మిగిలిన ధాన్యాలతో కలిపి తినవచ్చు.

# ఉదయాన్నే లేవను.. జిమ్‌కి వెళ్లను!



హీరోయిన్లు అంతా ఎంత అందంగా ఉంటారో చెప్పాల్సిన పనిలేదు. అందుకు కారణం నిత్యం ఫిట్ నెస్ ని కాపాడు కోవడం. ఉదాయాన్నే నిద్ర లేచి రన్నింగ్..వాకింగ్ లు చేయడం. జిమ్..యోగాలు చేయడం. పర్ఫెక్ట్ డైట్ ఫాలో అవ్వడం. ఇది సెలబ్రిటీ లైఫ్ స్టైల్లో ఓ భాగం. సెలబ్రిటీలు అంటే ఇలాగే ఉండాలి అని ఓ రూల్ కూడా రాసి పెట్టుకున్నారు. అందుకే 50 ఏళ్లు వచ్చినా అంత బ్యూటీగా కనిపిస్తుంటారు అన్నది వాస్తవంమరి ఉదయం లేవకుండా..జిమ్ కి వెళ్లకుండా అందంగా ఉండే హీరోయిన్లు ఎవరైనా ఉన్నారంటే? ముందుగా ఈ భామ పేరుచెప్పాల్సి ఉంటుందేమో. ఆమె ఎవరో కాదు ప్రియాంక మోహన్. ఈ బ్యూటీ గురించి చెప్పాల్సిన పనిలేదు. అందమే అసూయ పడేంత అందం ఆమె సొంతం. పాలనురుగుల సౌందర్యం. ఆ కళ్లు.. ముక్కు... కను బొమ్మలు ఇలా ఒకటేంటి? ప్రియాంక అందానికి ఫిదా కాని కుర్రాళ్లంటూ ఉండరు. మరి ఇదంతా ఎలా సాధ్యమంటే చెప్పడం కష్టం.ఎందుకంటే ఆ సీక్రెట్ మాత్రం చెప్పలేదు. అందరిలా తాను జిమ్ కి వెళ్లనని...పని ఉంటే తప్ప ఉదయాన్నే నిద్రలేచే టైప్ కాదు అని తెలిపింది. దీంతో ఇదేదో బాగుందే ? అంటూ అందరూ ఆమెను గనుక ఫాలో అయ్యేరు. బొక్కబోర్లా పడతారు. హీరోయిన్ కాబట్టి ఆమె తీసుకోవాల్సిన జాగ్రత్తలు తీసేసుకుంటుంది.

ఉదయాన్నే లేవలనే కండీషన్ పెట్టుకోకుండా బ్యూటీకి సంబంధించి ఇతర వేళల్లో సమయాన్ని కేటాయిస్తుంది. కుర్రాళ్లకే ఇలా చమత్కారాలు విసురుతుంది. ఇక టాలీవుడ్ లో ఈ బ్యూటీ జర్నీ గురించి తెలిసిందే.

నాని గ్యాంగ్ లీడర్ సినిమాతో అమ్మడు తెలుగు తెరకు పరిచయమైన సంగతి తెలిసిందే. అటుపై శ్రీకరం అనే సినిమాలో నటించింది. ఈ రెండు సినిమాలు కూడా పెద్దగా ఆడలేదు. దీంతో ప్రియాంక కొన్నాళ్లు తమిళ్ సినిమాలే చేసింది. ప్రస్తుతం నానితోనే మళ్లీ %-%సరిపోదా శనివారం%-% అనే సినిమా చేస్తోంది. తమిళ్ లో బ్రదర్ అనే సినిమా చేస్తోంది.

# శ్రద్ధ హాట్ షో.. హీట్ పెరిగిపోతుందోచ్



బాలీవుడ్ స్టార్ హీరోయిన్ శ్రద్ధా కపూర్.. ఎంత ఫేమస్ ఓ చెప్పనక్కరలేదు. ఆమె తన గ్లామర్ షోతో కుర్రాకారు మతిపోగొడుతూ.. అందాలను ఆరబోస్తూ ఉంటుంది. ఇక తాజా శ్రద్ధ తన ఎద అందాలతో మెస్మరైజ్ చేస్తోంది. శ్రద్ధా పోస్ట్ చేసిన లేటెస్ట్ పిక్స్ కు నెటిజన్లు ఫిదా అవుతున్నారు. తెలుగులో పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ సరసన జోడీగా నటించిన చిత్రం సాహో. ఈ ప్రభాస్ కు జోడీగా శ్రద్ధా నటించి మంచి మార్కులే కొట్టేసింది. సుజిత్ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా కలెక్షన్ల పరంగా బాగానే అనిపించినా.. ఆశించిన స్థాయిలో గుర్తింపు రాలేక పోయింది. ఇక ఈ హీరోయిన్ తన గ్లామర్ షోలో తగ్గేదే లేదంటోంది. సోషల్ మీడియాను షేక్ చేసేలా గ్లామర్ పిక్స్ షేర్ చేస్తూ.. కుర్రాకారు గుండెల్లో మంట పుట్టిస్తోంది.

ఇక తన పిక్స్ తో తన పాపులారిటీని మరింత పెంచేస్తోంది.ఎప్పుడూ నెట్టింట యాక్టివ్ గా ఉండే ఈ భామ... తన వ్యక్తిగత విషయాలను షేర్ చేసకుంటూ తన అభిమానులను పలకరిస్తూ ఉంటుంది. అలాగే లేటెస్ట్ అవుట్ ఫిట్ లో అదిరిపోయే ఫొటోషూట్లు చేస్తూ.. ఫాలోవర్స్ ను పెంచుకునే పనిలో పడింది. ఇక శ్రద్ధా దాస్ తెలుగు ఆడియెన్స్ కు కూడా చాలా దగ్గరైందనే చెప్పాలి. ప్రభాస్ సరసన ఈ బ్యూటీ నటించి.. వీళ్ల కెమిస్ట్రీకి తెలుగు ఆడియెన్స్ అయితే ఫిదా అయ్యారనే చెప్పాలి. ఇక అంతకు ఆషిక్ 2 సినిమాలో నటించి సౌత్ ఆడియెన్స్ కు మరింత దగ్గరైంది. తెలుగులో చేసింది ఒక్కసినిమా అయిన శ్రద్ధా కపూర్ కు సౌత్ లో మంచి క్రేజ్ ఏర్పడింది.

మరోవైపు బాలీవుడ్ లోనూ వరుస చిత్రాల్లో నటించి నార్త్ ఆడియెన్స్ ను అలరిస్తూనే ఉంది.తాజాగా శ్రద్ధా పోస్ట్ చేసిన పిక్స్ లో శ్రద్ధా అందాలు ఆకట్టుకుంటున్నాయి. పింక్ డ్రెస్ లో శ్రద్ధా గ్లామరస్ గా ఉంది. ఎద అందాలు చూపిస్తూ టెంప్ట్ చేస్తోందీ ఈ భామ. శ్రద్ధా గ్లామర్ కు నెటిజన్లు ఫిదా అవుతున్నారు. లైక్ లు కామెంట్లతో పొగుడుతూ ఆకాశానికి ఎత్తుతున్నారు. ఇక దీనికి ఇట్స్ మండే..లెట్స్ స్లె టుడే అంటూ క్యాప్షన్ ఇచ్చింది.

# క్లోజప్ సెల్ఫీతో ఎద అందాలు చూపుతున్న క్యూటీ



లవ్ ఫెయిల్యూర్ సినిమాతో అప్పట్లో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ ఐశ్వర్య మీనన్. అప్పట్లో ఈ అమ్మడిని తెలుగు ప్రేక్షకులు పెద్దగా పట్టించుకోలేదు. ఆ తర్వాత తెలుగు లో ఈమెకు ఆఫర్లు రాలేదు. కానీ అప్పటి నుండి కూడా తమిళం.. కన్నడ మరియు మలయాళంలో సినిమాలు చేస్తూ కెరీర్ ను స్ట్రాంగ్ గా చేసుకుంది.

దాదాపు పదేళ్ల తర్వాత తెలుగు లో ఈ అమ్మడు రీ ఎంట్రీకి సిద్ధం అయ్యింది. యంగ్ హీరో నిఖిల్ నటిస్తున్న స్పై సినిమా లో ఈ అమ్మడు నటిస్తున్న విషయం తెల్సిందే.

ఐశ్వర్య మీనన్ హీరోయిన్ గా ఒక వైపు ఫుల్ బిజీగా ఉన్నా కూడా మరో వైపు ఇలా అందాల ఆరబోత విషయంలో రాజీ లేకుండా ఉంటుంది.

గతంలో స్కిన్ షో విషయంలో కాస్త మొహమాట పడ్డట్లుగా అనిపించినా కూడా ఇప్పుడు ఆ మొహమాటం ను పక్కకు పెట్టినట్లుగా వ్యవహరిస్తుంది.

హీరోయిన్ గా ఐశ్వర్య మీనన్ కి కమర్షియల్ సక్సెస్ లు.. ఆఫర్లు రావాలి అంటే కచ్చితంగా స్కిన్ షో చేయాల్సి ఉంది. అందుకే ఇలాంటి ఫొటోలను షేర్ చేస్తూ వస్తోంది.

తాజాగా ఇలా క్లోజప్ సెల్ఫీ తో అందాలను చూపిస్తూ యూత్ ఆడియన్స్ కు కన్నుల విందు చేస్తోంది. ఇంతకు ముందు థైస్ ను ఎక్స్ పోజ్ చేసి అలరించిన ఈ అమ్మడు ఈసారి ఎద సౌందర్యం ని చూపించి కన్నుల విందు చేసింది. ఈ అమ్మడి అందాల జోరు చూస్తూ ఉంటే తెలుగు లో స్పై తర్వాత చాలా బిజీ అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.



# బాత్‌టబ్‌లో చిత్రాంగద హొయలు

బాలీవుడ్ లో రెండు దశాబ్దాల కెరీర్ కి చేరువలో ఉంది చిత్రాంగదా సింగ్. కథానాయికగా చెప్పుకోదగ్గ బ్లాక్ బస్టర్స్ లో నటించిన చిత్రాంగద.. 2023లో సూర్మ అనే సినిమాతో నిర్మాతగా కూడా మారారు. చిత్రాంగదకు సోషల్ మీడియాల్లోను అసాధారణ ఫాలోయింగ్ ఉంది. దానికి కారణం ఏమిటో ఇదిగో ఇక్కడ ఉంది. చిత్రాంగద నటిగా ఐటమ్ క్వీన్ గా సుపరిచితురాలు. సోషల్ మీడియాల్లోను జరంత స్పీడ్ గానే ఉంది. నిరంతరం వేడెక్కించే హాట్ ఫోటోషూట్లను షేర్ చేస్తూ ఇన్ స్టాలో భారీ ఫాలోయింగ్ సంపాదించుకుంది. తాజాగా మరోసారి రెడ్ హాట్ లుక్ లో దర్శనమిచ్చింది. బాత్ టబ్‌లో రెడ్ హాట్ డ్రెస్ లో కనిపించిన చిత్రాంగద స్టన్నింగ్ ఫోజ్‌లు ఇంటర్నెట్ లో వైరల్ గా మారుతున్నాయి. తాజా ఫోటోషూట్ తో మరోసారి చిత్రాంగద ఏం చేస్తోంది? అంటూ అభిమానులు ఆరాలు తీస్తున్నారు. నిజానికి చిత్రాంగద సింగ్ 19 ఏళ్ల కెరీర్ లో ఎన్నో విలక్షణ పాత్రలతో ఆకట్టుకుంది. కెరీర్ బండి నెమ్మదిగా సాగినా కానీ, కొన్ని చెప్పుకోదగ్గ విజయాలను ఖాతాలో వేసుకుంది. రెండు దశాబ్దాలకు చేరువైన ప్రయాణంలో.. అసలు తన ఆది అంతం గురించి ప్రశ్నిస్తే....ఇలా చెప్పింది. "నేను మోడలింగ్ చేసాను.. కొన్ని మ్యూజిక్ వీడియోలలో కనిపించాను. ఆపై నేను సంతోషంగా వివాహం చేసుకున్నాను. నేను బాలీవుడ్‌లోకి రావాలని అస్సలు ప్రయత్నించలేదు. నా బాలీవుడ్ అరంగేట్రానికి గుర్తుగా హజారోన్ ఖ్వైషీన్ ఐసీ నా విధిలో రాసి ఉందని నేను భావిస్తున్నాను. దర్శకుడు సుధీర్ మిశ్రా ఈ చిత్రంలో తన గీత (పాత్ర)గా మోడల్‌ను కోరుకోవడం లేదని తెలిసింది. ఆ పాత్ర ఆడిషన్స్ కోసం నరకయాతన పడ్డాడు. అతడు ఆ పాత్ర కోసం చాలా మంది (నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా) నటులను ఆడిషన్ చేసాడు. గుల్జార్ సాబ్ దర్శకత్వం వహించిన మ్యూజిక్ వీడియోలో నేను పనిచేసినందున సుధీర్ నన్ను కలవమని ప్రొడక్షన్‌లో ఒకరు సూచించారు. ఆ సమయంలో నేను నా (మాజీ) భర్త (గోల్ఫర్, జ్యోతి రంధవా) టోర్నమెంట్ కోసం కొరియాకు వెళ్లాల్సి ఉంది. అయితే నాకు ఈ కాల్ వచ్చాక నేను వెనక్కి తగ్గాను. ఆడిషన్స్ తర్వాత మోడల్ ఈ పాత్రలో నటించడం ఇష్టం లేదని దర్శకుడు అన్నారు. ఆడిషన్స్‌లో సుధీర్‌కి సహాయం చేస్తున్న స్వానంద్ (కిర్కిరే) ఆ ఆడిషన్‌లో నా డైలాగ్స్ ను ఎలా చెప్పాలనే దానిపై నాకు శిక్షణ ఇచ్చాడు. కే కే మీనన్ లాంటి స్టార్ సరసన నటించాల్సి ఉన్నందున అనుభవజ్ఞురాలైన కథానాయికను నటింపజేయాలనుకున్నాడు. అయితే చివరికి సుధీర్ నాలో కొంత స్పార్క్ చూసి నాతో కలిసి పనిచేయడానికి అంగీకరించాడు అని తెలిపారు. బాలీవుడ్ లోకి ప్రవేశించడానికి చాలా మంది చాలా కష్టపడ్డారని, కానీ బాలీవుడ్‌లో (స్మైల్స్) అడుగుపెట్టడానికి నేను పెద్దగా కఠినమైన సమయాన్ని ఎదుర్కోలేదని అన్నారు. చిత్రాంగద సింగ్ చివరిసారిగా నటించిన %-%బాబ్ బిస్వాస్‌లో తన పాత్రకు గుర్తింపు లభించింది. గ్యాస్‌లైట్ అనే చిత్రంలోను చిత్రాంగద నటించింది.